నేటి కందం- నేటికి అందం

ఒనగూర్చగ దేశజులకు
ఘనతరమగు విషయములను గణనీయముగా
మన దేశ మ్మోదినమున
"జనగణన"ను మొదలు పెట్టె చైతన్యముతోన్ !!
ఈ రోజు నుండీ సార్వత్రిక జనాభా లెక్కలను ప్రభుత్వం ప్రారంభించింది



-రాధశ్రీ
సెల్:9494481210

# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com ఎడిటర్: బైస దేవదాస్ సెల్:9000065433 E-mail:netinijam93@gmail.com

చురక

అక్రమాలు కబ్జాలు
అన్నిటిలో కమిషన్లు
పాలకుల క్విడ్ ప్రోలు
పరిశ్రమల డొనేషన్లు
అధికారం ఎప్పటికీ
అవినీతికి ప్రియ నేస్తం
అవునన్నా కాదన్నా
అదే అభయ హస్తం



-వేల్పుల నారాయణ
9440433475

హైదరాబాద్ బుధవారం 1-4-2026 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93 Postal No.HQ/SD/258/2024-2026. Posting at BPC-IV, Patrika channel, Nampally, Hyderabad-500 001. సంపుటి :32 సంచిక:180 పేజీలు:6 వెల: రూ.1/-

## అస్సాంలో బీజేపీ ఎన్నికల మ్యానిఫెస్టో.. మహిళలకు నెలకు రూ.3 వేలు..!



న్యూఢిల్లీ, మార్చి 31: అస్సాం అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ మంగళవారం ఎన్నికల మ్యానిఫెస్టో ను విడుదల చేసింది. ఇందులో ఉమ్మడి పౌర స్మృతి తోపాటు మహిళలకు నెలకు రూ.3 వేలు అందిస్తామంటూ పలు హామీలు ప్రకటించింది. మొత్తం 31 హామీలతో కూడిన మ్యానిఫెస్టోను అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ సహా పలువురు నేతలు విడుదల చేశారు.

కాగా 126 అసెంబ్లీ స్థానాలు ఉన్న అస్సాంలో ఏప్రిల్ 9న పోలింగ్ జరగనుంది. మే 4న ఫలితాలు వెలువడనున్నాయి. రాజ్యాంగంలోని ఆరవ షెడ్యూల్, ఎస్టీ ప్రాంతాలు మినహా అస్సాం అంతటా ఉమ్మడి పౌరస్మృతిని అమలు చేస్తామనేది మ్యానిఫెస్టోలోని ముఖ్యమైన అంశాల్లో ఒకటి. అస్సాంను వరదరహిత రాష్ట్రంగా మార్చేందుకు చర్యలు తీసుకోవడం అనేది రెండో ముఖ్యాంశం.

అదేవిధంగా బంగ్లాదేశీ మియాలు ఆక్రమించుకున్న భూములను తిరిగి స్వాధీనం చేసుకోవడం, అరుణోదయ పథకం కింద అర్హులైన మహిళలకు నెలకు రూ.3 వేల చొప్పున అందజేయడం, ఐదేళ్లలో 2 లక్షల మందికి ఉద్యోగాల కల్పన, లఖ్‌పతి దీదీ పథకం కింద 40 లక్షల మంది మహిళలకు ప్రోత్సాహకాలు అందించడం అనేవి మ్యానిఫెస్టోలో ముఖ్యాంశాలుగా ఉన్నాయి.

## మీ క్రూడ్ ఆయిల్‌ను మీరే తెచ్చుకోండి: ట్రంప్

న్యూఢిల్లీ, మార్చి 31:ఇరాన్‌పై దాడుల్లో తమకు సహకరించని దేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా తన అసంతృప్తిని వెళ్ళగక్కారు. యూఎస్‌కు సహకరించని దేశాలు హోర్ముజ్ జలసంధికి వెళ్లి ముడి చమురును తెచ్చుకోవాలని అన్నారు. అది కుదరకపోతే అమెరికా నుంచి ముడి చమురును కొనుగోలు చేయాలని సూచించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్‌లో ఆయన పోస్టు పెట్టారు.

'ఇరాన్‌పై దాడులు చేసేందుకు యూఎస్‌కు సహకరించక, హోర్ముజ్ జలసంధి నుంచి చమురును తెచ్చుకోలేకపోతున్న బ్రిటన్ వంటి దేశాలకు నేను ఒక సూచన చేస్తున్నాను. మీకు రెండు మార్గాలు ఉన్నాయి. ఒకటి యూఎస్ నుంచి ముడి చమురును కొనుగోలు చేయాలి. మా వద్ద అది సమృద్ధిగా ఉంది. రెండోది కాస్త ధైర్యాన్ని కూడగట్టుకుని హోర్ముజ్‌కు వెళ్లి చమురును తెచ్చుకోవాలి. మీ కోసం మీరు పోరాడటాన్ని ఇకపై మీరు నేర్చుకోవాలి. యూఎస్ మీకు ఎల్లప్పుడూ సాయంగా వస్తుందని అనుకోవద్దు. మీరూ మాకు సహాయం చేయలేదన్న విషయాన్ని మర్చిపోవద్దు. ఇరాన్ దాదాపుగా తుడిచిపెట్టుకుపోయింది. కష్టమైన ఈ పనిని మేము పూర్తి చేశాము. ఇక మీ ముడి చమురును మీరే వెళ్లి తెచ్చుకోండి' అని ట్రంప్ తన సోషల్ మీడియా వేదికగా ట్రూత్ సోషల్‌లో పోస్టు పెట్టారు.

గల్ఫ్ ఉద్రిక్తతలు మొదలై నెల రోజులు దాటిపోయినా ఇరాన్ ఇప్పటికీ హోర్ముజ్‌పై తన పట్టును సడలించని విషయం తెలిసిందే. ఈ జలసంధి మీదుగా చమురు రవాణాకు ఆటంకాలు ఏర్పడటంతో అంతర్జాతీయ మార్కెట్స్‌లో ముడి చమురు ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం తప్పదన్న ఆందోళన వ్యక్తం అవుతోంది.

## సమస్యలు పరిష్కరించాలని తుంగతుర్తిలో ఆశ వర్కర్ల నిరసన



నల్గొండ, మార్చి 31:రాష్ట్రంలోని ఆశా వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తుంగతుర్తి మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డుపై మంగళవారం ఆశా వర్కర్లు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్ల సంఘం అధ్యక్షురాలు మేకల జయమ్మ మాట్లాడుతూ.. ఆశా వర్కర్లకు కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో పెట్టిన విధంగా నెలకు రూ.18 వేల వేతనం ఇవ్వాలని, ఆశా వర్కర్లకు పీఎఫ్, ఈఎస్ఐ, హెల్త్, లైఫ్ ఇన్సూరెన్స్ సదుపాయాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు జిలకర రాజేశ్వరి, సుజాత, సునీత, రామ, కోటీ, పద్మ, కమల, మాధురి, ఉమా, యాకలక్ష్మి, ఆదాంబి పాల్గొన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా రేపటి నుంచి చికెన్ దుకాణాలు బంద్

హైదరాబాద్, మార్చి 31: తెలంగాణలో రేపటి నుంచి చికెన్ దుకాణాలు బంద్ కానున్నాయి. పౌల్ట్రీ కంపెనీలు మార్జిన్‌లు పెంచే వరకు నిరవధిక బంద్ పాటిస్తామని చికెన్ షాప్ ఓనర్స్ అసోసియేషన్ హెచ్చరించింది. గతంలో కంటే మార్జిన్ ఇప్పుడు తక్కువగా ఇస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. గతంలో పౌల్ట్రీ వాళ్లు రిటైల్ దుకాణాలకు కిలోకు రూ.26 మార్జిన్ ఇచ్చేవారని, గత ఇరవై ఏళ్లుగా ఇదే మార్జిన్ ఇస్తున్నారని, ఇటీవల ఈ మార్జిన్ రూ.16 కు తగ్గించారని దుకాణ యజమానులు ఆందోళన వ్యక్తంచేశారు.

కేజీ చికెన్ మార్జిన్ రూ.30 ఇవ్వాలని ఓనర్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. అందుకే మార్జిన్ పెంచే వరకు రేపటి నుంచి నిరవధిక బంద్‌కు పిలుపునిస్తున్నట్లు తెలిపింది. ప్రస్తుతం చికెన్ విక్రయాలపై వస్తున్న లాభాలు తక్కువగా ఉండటంతో షాపులు నిర్వహించడం కష్టంగా మారినట్లు అసోసియేషన్ నాయకులు చెబుతున్నారు. తక్కువ మార్జిన్ వల్ల వ్యాపారుల జీవనోపాధి సవాల్‌గా మారిందని అంటున్నారు. తమ సమస్యలు పరిష్కారమయ్యే వరకు నిరసన కొనసాగుతుందని తెలిపారు.

## రైతులకు గుడ్ న్యూస్.. మంత్రి కీలక ఆదేశాలు..

హైదరాబాద్, మార్చి 31: పసుపు రైతులకు ఊరటనిస్తూ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక ఆదేశాలు జారీ చేశారు. అకాల వర్షాలతో పసుపు పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని చెప్పారు. తడిసిన పసుపును కోతలు లేకుండా కొనుగోలు చేయాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. తేమ పేరుతో రైతులను ఇబ్బంది పెట్టొద్దని అధికారులను హెచ్చరించారు. మార్కెట్ యార్డు అధికారులు రైతులను ఇబ్బంది పెడితే.. కఠిన చర్యలు తీసుకుంటామంటూ మంత్రి తుమ్మల వార్నింగ్ ఇచ్చారు.

మంగళవారం నాడు మీడియాతో మాట్లాడిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.. నిజామాబాద్ మార్కెట్‌కు భారీగా పసుపు వచ్చిందన్నారు. 4,500 కుప్పలు (27,400 బస్తాలు) యార్డుకు చేరిందన్నారు. 500 కుప్పలు బహిరంగ ప్రదేశాల్లో నిల్వ ఉందని చెప్పిన మంత్రి.. పసుపు రక్షణకు 1,500 టార్పాలిన్‌లు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. గాలులు, వర్షాలతో 70 – 80 కుప్పలు తడిశాయన్నారు. దీని కారణంగా దాదాపు 40 మంది రైతులకు నష్టం వాటిల్లిందన్నారు. తడిసిన పసుపును పూర్తి తూకంతో కొనుగోలు చేయాలని మార్కెట్ యార్డ్ అధికారులను ఆదేశించారు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.

న్యూఢిల్లీ, మార్చి 31:పశ్చిమాసియాలో ఉద్రిక్తతల ప్రభావంతో ప్రపంచవ్యాప్తంగా ఇంధన సంక్షోభం తలెత్తిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఇంత సంక్షోభంలోనూ ఇండియాలో పరిస్థితి అదుపులో ఉందని చెప్పారు. భారత్ సమర్థవంతంగా అమలు చేస్తున్న విదేశాంగ విధానం, ప్రజల ఐక్యతే ఇందుకు కారణమని

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం.. ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి..!

మెదక్, మార్చి 31: సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు ఎంతో వరం లాంటిదని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. రాయపోల్ మండలం ఎల్కంటి గ్రామానికి చెందిన జాల రమేష్‌కు రూ.60 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును సోమవారం ఆయన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ భక్తి వెంకటయ్యతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్పొరేట్ ఆసుపత్రిలో వైద్యం కోసం ఖర్చు చేసిన డబ్బులను తిరిగి సీఎంఆర్ పథకం ద్వారా పొందడం పేదలకు ఆసరాగా నిలుస్తుంది తెలిపారు.

దుబ్బాక నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో సీఎం రిలీఫ్ ఫండ్ పథకాన్ని లబ్ధిదారులకు అందిస్తున్నామని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు.

## కూకట్‌పల్లిలో దారుణం.. కన్న తల్లే..

హైదరాబాద్, మార్చి 31: కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం చోటు చేసుకుంది. కైతలాపూర్ రాఘవేంద్ర కాలనీలో ఓ మహిళ తన ఇద్దరు కుమారులను చంపేసింది. ఆ తరువాత తానూ ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. ఇందుకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సదరు మహిళ తన ఇద్దరు పిల్లలు కార్తీక్ (12), కౌశిక్ (10) లతో కలిసి రాఘవేంద్ర కాలనీలో నివాసం ఉంటోంది.

కుటుంబ తగాదాల కారణంగా భర్త ప్రవీణ్ దూరంగా ఉంటున్నాడు. అయితే, ఇటీవలే అతను రెండో వివాహం చేసుకున్నాడు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన మహిళ.. తన ఇద్దరు కొడుకులను చంపేసింది. ఆ తరువాత తాను కూడా ఆత్మహత్య చేసుకుంది. దీనిని గమనించిన స్థానికులు.. కూకట్‌పల్లి పీఎస్‌కు సమాచారం అందించారు. వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. మృతదేహాలను పరిశీలించి.. పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. తల్లి ఇంతటి దారుణానికి పాల్పడటానికి గల పూర్తి కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. పూర్తి స్థాయి దర్యాప్తు చేస్తున్నారు.

## కూకట్‌పల్లిలో దారుణం.. కన్న తల్లే..

హైదరాబాద్, మార్చి 31: కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం చోటు చేసుకుంది. కైతలాపూర్ రాఘవేంద్ర కాలనీలో ఓ మహిళ తన ఇద్దరు కుమారులను చంపేసింది. ఆ తరువాత తానూ ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. ఇందుకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సదరు మహిళ తన ఇద్దరు పిల్లలు కార్తీక్ (12), కౌశిక్ (10) లతో కలిసి రాఘవేంద్ర కాలనీలో నివాసం ఉంటోంది.

కుటుంబ తగాదాల కారణంగా భర్త ప్రవీణ్ దూరంగా ఉంటున్నాడు. అయితే, ఇటీవలే అతను రెండో వివాహం చేసుకున్నాడు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన మహిళ.. తన ఇద్దరు కొడుకులను చంపేసింది. ఆ తరువాత తాను కూడా ఆత్మహత్య చేసుకుంది. దీనిని గమనించిన స్థానికులు.. కూకట్‌పల్లి పీఎస్‌కు సమాచారం అందించారు. వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. మృతదేహాలను పరిశీలించి.. పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. తల్లి ఇంతటి దారుణానికి పాల్పడటానికి గల పూర్తి కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. పూర్తి స్థాయి దర్యాప్తు చేస్తున్నారు.

## దేశంలో ఇంధన పరిస్థితి అదుపులో ఉంది: మోదీ



అన్నారు. ప్రధానమంత్రి గుజరాత్ పర్యటనలో భాగంగా మంగళవారంనాడు అసర్వా- అసర్వా-ఖేద్‌బ్రహ్మ రైలు సర్వీసును జెండా ఊపి ప్రారంభించారు. పలు రైల్వే ప్రాజెక్టులను కూడా ఈ సందర్భంగా ప్రారంభించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ, జాతీయ సంఘీభావం అవసరమైన ప్రస్తుత తరుణంలో కాంగ్రెస్ నేతలు భయాలు, వదంతులు వ్యాప్తి చేయడంలో బిజీగా ఉన్నారని తప్పుపట్టారు. చిక్కులు మరింత పెరుగుతాయని కాంగ్రెస్ ఎదురు తెన్నులు చూస్తోందని, తమ రాజకీయ ప్రయోజనాల కోసం పరిస్థితిని వాడుకునేందుకు రాజకీయ రాబందులా ఎదురు చూస్తోందని విమర్శించారు.

సోలార్ విద్యుత్ రంగంలో గుజరాత్ ముందంజలో ఉంటూ వెలుగులు విరజిమ్ముతోందని ప్రధాని ఈ సందర్భంగా ప్రశంసించారు. పునరుత్పాదక ఇంధన అభివృద్ధిలో దేశంలోనే గుజరాత్ ముందుందని అన్నారు. 2010 లో తాను గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మల్టీ టెక్నాలజీ ప్రాజెక్టు అయిన సోలార్ పార్క్‌ను ఏర్పాటుకు చొరవ తీసుకున్నానని, అది ఈ ప్రాంతంలో సోలార్ ఎనర్జీ మూవ్‌మెంట్‌కు ఎంతో దోహదపడిందని గుర్తు చేశారు.

## కువైట్ చమురు ట్యాంకర్‌పై ఇరాన్ డ్రోన్ దాడి.. భారీగా చెలరేగిన మంటలు

న్యూఢిల్లీ, మార్చి 31:ఇరాన్ గల్ఫ్ దేశాలపై తన దాడులను తీవ్రతరం చేసింది. తాజాగా కువైట్‌కు చెందిన ఓ చమురు ట్యాంకర్ పై భీకర దాడిచేసింది. ఈ ఘటనలో భారీగా మంటలు చెలరేగాయి. కువైట్ పెట్రోలియం కార్పొరేషన్ ఈ ఘటనను ఒక ప్రకటనలో ధ్రువీకరించింది. కువైట్‌కు చెందిన 'అల్ సల్మీ అనే భారీ ముడిచమురు నౌక దుబాయ్ పోర్టు వద్ద ఉంది.

దీనిపై ఇరాన్ డ్రోన్‌తో దాడి చేయగా పెద్దఎత్తున మంటలు చెలరేగాయి. వీటిని అదుపులోకి తీసుకొచ్చేందుకు రెస్క్యూ సిబ్బంది ప్రయత్నిస్తున్నారు. ఘటన తీవ్రత ఎక్కువగా ఉన్నప్పటికీ 24 మంది సిబ్బంది సురక్షితంగానే ఉన్నారని, ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని అధికారులు ధ్రువీకరించారు. అయితే దాడి సమయంలో ట్యాంకర్ నిండా చమురు ఉన్నట్లు తెలుస్తోంది. సముద్ర జలాల్లో చమురు ఒలికే ప్రమాదం ఉందని కువైట్ పెట్రోలియం కార్పొరేషన్ ఆందోళన వ్యక్తంచేసింది. ఈ ఘటనను దుబాయ్ అధికారులు కూడా ధ్రువీకరించారు. రెస్క్యూ సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చినట్లు వెల్లడించారు.

## బెంగళూరులో సిద్ధిపేటకు చెందిన సాఫ్ట్‌వేర్ దంపతుల ఆత్మహత్య

బెంగళూరు, మార్చి 31: భర్త గదిలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మరి కొన్ని నిమిషాలకే అతడి భార్య కూడా బలవన్మరణానికి పాల్పడింది. ఈ ఘటన స్థానికంగా సంచలనం సృష్టించింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాలను స్వాధీనం చేసుకుని పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

పోలీసుల కథనం ప్రకారం.. తెలంగాణలోని సిద్ధిపేటకు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ కె.భానుచందర్ రెడ్డి(32), బీబీ షాజియా సిరాజ్(31) వివాహం చేసుకుని బెంగళూరులో నివసిస్తున్నారు. బీబీ షాజియా సిరాజ్ కూడా ప్రముఖ ఐటీ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తోంది. సోమవారం భర్త భానుచందర్ రెడ్డి గదిలోకి వెళ్లి తలుపులు వేసుకుని ఆత్మహత్మ చేసుకున్నాడు. భార్య ఎంత కొట్టినా తలుపు తెరవ లేదు. దాంతో స్థానికుల సాయంతో తలుపులు బద్దలుకొట్టింది.

ఇంతలో గదిలో భర్త భానుచందర్ ఫ్యాన్‌కు ఉరివేసుకున్నాడు. అనంతరం బీబీ షాజియా కూడా అపార్ట్‌మెంట్ 17వ అంతస్తుపై నుంచి దూకి ఆత్మహత్య చేసుకుంది. దీంతో అపార్ట్‌మెంట్ వాసులు.. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకున్నారు. భానుచందర్ రెడ్డి దంపతుల వివరాలను స్థానికులను అడిగి తెలుసుకుంటున్నారు. వారి మరణానికి గల కారణాలు తెలియరాలేదు. అధిక ఒత్తిడి, అనారోగ్యం, మానసిక సమస్యలు తదితర కారణాలేమైనా అయ్యుండొచ్చని పోలీసులు భావిస్తున్నారు.

పోస్ట్‌మార్టం నివేదిక వస్తే తప్ప ఈ దంపతుల ఆత్మహత్యకు గల కారణాలు తెలియదని పోలీసులు వివరించారు. మరోవైపు మృతుల తల్లిదండ్రులు ఇప్పటికే బెంగళూరు చేరుకున్నారు. వీరి మృతితో ఇరు కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు.

## బీజేపీలో చేరిన టెన్నిస్ లెజెండ్ లియాండర్ పేస్



న్యూఢిల్లీ, మార్చి 31:భారతీయ టెన్నిస్ క్రీడాకారుడు, లెజెండరీ ప్లేయర్ లియాండర్ పేస్(ఒవజీనిటవతీ ఖజీవబ).. ఇవాళ భారతీయ జనతా పార్టీలో చేరారు. ఆ పార్టీ సీనియర్ నేతలు, కేంద్ర మంత్రులు కిరణ్ రిజిజు సమక్షంలో లియాండర్ పార్టీలో చేరారు. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పేస్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. కొన్ని రోజుల క్రితం బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్‌ను కోల్‌కతాలో పేస్ కలిశారు.దీంతో టెన్నిస్ స్టార్ బీజేపీలో చేరుతారన్న ఊహాగానాలు వినిపించాయి. 2021లో లియాండర్ పేస్ తృణమూల్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. 2022 గోవా ఎన్నికల్లో అతను ఆ పార్టీ తరఫున ప్రచారం నిర్వహించాడు. కానీ పేస్ ఆ ఎన్నికల్లో ప్రత్యక్షంగా పోటీపడలేదు.

బీజేపీలో చేరిన తర్వాత పేస్ మాట్లాడారు. తన జీవితంలోని 40 ఏళ్ల పాటు దేశానికి ఆడానని, అనేక టోర్నీల్లో దేశానికి ప్రాతినిధ్యం వహించానని, డేవిస్ కప్, ఒలింపిక్స్‌లో ఆడి తనకు, తన కుటుంబానికి, దేశానికి గౌరవాన్ని తీసుకువచ్చినట్లు చెప్పారు. ఇప్పుడు కొత్త ఫీల్డ్‌లోకి ఎంటర్ అవుతున్నానని, తన సోదరులు తనకు బాధ్యతను అప్పగించారని, ఈ దేశానికి, యువతకు సేవ చేయాలని ఉందన్నారు. ప్రజాసేవ బాధ్యతలు అప్పగించిన ప్రధాని మోదీ, మంత్రి అమిత్ షా, నతిన్ నబిన్‌లకు ఆయన థ్యాంక్స్ చెప్పారు.

# ఆల్ ఫూల్స్ డే - 01 ఏప్రిల్ !

## (01 ఏప్రిల్ "ఏప్రిల్ ఫూల్స్ డే" సందర్భంగా)

"తాజా సమాచారం ప్రకారం, అమెరికా అధ్యక్షుడు తాను ఇటీవల తీసుకున్న నిర్ణయాలన్నింటినీ వెనక్కి తీసుకున్నారనే వార్త ప్రపంచ మానవాళిని ఆనంద డోలికల్లో ముంచేస్తున్నది. అదే విధంగా ప్రపంచ ప్రజలు స్మార్ట్‌ఫోన్‌పై విరక్తి చెంది నేటి నుంచి వాడడం మానేశారనే వార్త కూడా సంభ్రమాశ్చర్యాలకు గురి చేస్తున్నది". ఈ వార్తలను మీరు నమ్మడం లేదు కదా ! మీరు నమ్మినట్లైతే మీరు పప్పులో కాలేయినట్లే, ఏప్రిల్ ఫూల్ అయినట్లే.

### చిలిపి సరదాల నెలవు ఆల్ ఫూల్స్ డే :

అనాదిగా ప్రపంచ దేశాలు 01 ఏప్రిల్ రోజున "ఏప్రిల్ ఫూల్స్ డే" లేదా "ఆల్ ఫూల్స్ డే" నిర్వహించుకోవడం చూస్తేనే ఉన్నాం. ఆత్మీయులను సరదాగా ఆట పట్టించడం, క్షణ కాలం పాటు అబద్ధాలతో సహచరులు లేదా బంధువులను ఆశ్చర్యచకితులను లేదా ఫూల్ చేయడం, లేని దానిని ఉన్నట్లు లేదా ఉన్న దానిని లేనట్లుగా భ్రమింపజేయడం, జోక్స్ వేసుకొని నవ్వుకోవడం, చిలిపిగా ఒకరినొకరు మోసం చేసుకోవడం, అబద్ధపై వార్తలను సామాజిక మాద్యమాల్లో పోస్ట్ చేయడం లాంటి పలు ప్రవర్తనలతో ఏప్రిల్ ఫూల్ అంటూ సంతోషంగా గడపడం "ఆల్ ఫూల్స్ డే"కు మాత్రమే సొంతం.

### ఏప్రిల్ ఫూల్ దినం చారిత్రక నేపథ్యం:

చారిత్రక నేపథ్యాలను తవ్వి చూస్తే ఏప్రిల్ ఫూల్స్ డే జననం 1582కు చెందుతుంది.

ఫ్రాన్స్‌లో 01 ఏప్రిల్ రోజున ప్రారంభం అయ్యే జూలియన్ క్యాలెండర్ నుంచి 01 జనవరిన ప్రారంభమయ్యే గ్రిగోరియన్ క్యాలండర్‌కు మారిన సందర్భంలో ప్రజల కొంత అసౌకర్యానికి లోనుకావడం, ఈ మార్పును అర్థం చేసుకోలేదని వారిని ఏప్రిల్ ఫూల్‌గా గేలి చేయడం ఆచారంగా మారి, కాల క్రమంలో అన్ని దేశాలకు విస్తరించడంతో ఏప్రిల్ ఫూల్ డే బహుళ ప్రచారంలోకి వచ్చింది.

మరో వివరణ ప్రకారం హిలారీ అనే పురాతన రోమ్ పండుగలో రుతువులు మారుతూ వాతావరణ మార్పులు అసంబద్ధంగా ఉండడంతో ఏప్రిల్ ఫూల్ అంటూ ఒకరినొకరు ఆట పట్టించుకోవడం జరిగేదని కూడా తెలుపబడింది.

బైబిల్ ఆచారం ప్రకారం 'నోహ్' అనే పాత్ర తొలి ఏప్రిల్ ఫూల్ అయ్యాడని తెలుపుతున్నది. వ్యాపార సామ్రాజ్యాలు, క్రీడలు, రెస్టారెంట్లు లాంటి అనేక స్థలాల్లో కూడా 01 ఏప్రిల్ రోజున ఆల్ ఫూల్స్ డేను సరదాగా ప్రదర్శించడం జరుగుతూ వస్తున్నది.

హానికరం కాని, మరొకరి మనసు నొప్పించని జోక్స్, అవమానకరం కాని అవాస్తవ సమాచారాలు, ఆట పట్టించే సందర్భాలతో కొనసాగుతున్న ఆల్ ఫూల్స్ డే ప్రపంచ మానవాళిని సంతోష సాగరంలో ముంచేయడంతో పాటు మానసిక సాంత్వన చేకూర్చడం జరుగుతున్నది.

నేటి ఏప్రిల్ ఫూల్ డే సరదాగా గడపాలని, మన వల్ల మరొకరి మనసు నొచ్చుకోకూడదని అర్థం చేసుకుంటూ ఆనందంగా ఆల్ ఫూల్స్ డేను జరుపుకుందాం.

దైనందిన వేగవంతమైన జీవన విధానం లోంచి కొంత సమయాన్ని కేటాయించి ఏప్రిల్ ఫూల్ అంటూ మానసిక ఒత్తిడిని తగ్గించుకుంటూ ఈ రోజైనా ఉల్లాసంగా గడుపుదాం.



-డా॥బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

# నెదర్లాండ్స్ ప్రధానమంత్రితో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ సంభాషణ

న్యూఢిల్లీ, మార్చి 31:ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు నెదర్లాండ్స్ ప్రధానమంత్రి రాబ్ జెట్టెన్‌తో మాట్లాడారు. "భారత-నెదర్లాండ్స్ సంబంధాలను మరింత బలోపేతం చేసే అంశాలపై మేం చర్చించాం. ముఖ్యంగా సెమీకండక్టర్లు, భారీ నీటి ప్రాజెక్టులు, గ్రీన్ హైడ్రోజన్, నిపుణుల పరస్పర పర్యటనలు వంటి రంగాల్లో రెండు దేశాల భాగస్వామ్య అవకాశాల గురించి ప్రస్తావించాం" అని శ్రీ మోదీ పేర్కొన్నారు. పశ్చిమాసియా ప్రాంతంలో శాంతిసుస్థిరతలను త్వరగా పునరుద్ధరించాల్సిన అవసరాన్ని శ్రీ మోదీ ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.

"నెదర్లాండ్స్ ప్రధానమంత్రి రాబ్ జెట్టెన్‌తో మాట్లాడటం సంతోషంగా ఉంది. భారత-నెదర్లాండ్స్ సంబంధాలను మరింత బలోపేతం చేసే మార్గాలపై మేం చర్చించాం. సెమీకండక్టర్లు, భారీ నీటి ప్రాజెక్టులు, గ్రీన్ హైడ్రోజన్, నిపుణుల పర్యటనల వంటి రంగాల్లో భాగస్వామ్య అవకాశాలను గుర్తించాం. పశ్చిమాసియాలోని ప్రస్తుత పరిస్థితులపై కూడా అభిప్రాయాలను పంచుకున్నాం. ఆ ప్రాంతంలో శాంతి, సుస్థిరత్వాన్ని వీలైనంత త్వరగా పునరుద్ధరించాల్సిన అవసరాన్ని స్పష్టం చేశాం" అని సామాజిక మాధ్యమ వేదిక 'ఎక్స్' లో చేసిన పోస్టులో ప్రధానమంత్రి పేర్కొన్నారు.

# లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం నేరం

### -జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

శ్రీకాకుళం, మార్చి 31: లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం, ఫలితాలు వెల్లడించడం నేరమని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ హెచ్చరించారు. గర్భస్థ పూర్వ, గర్భస్థ శిశు లింగ నిర్ధారణ సలహా మండలి సమావేశం కలెక్టర్ అధ్యక్షతన మంగళవారం కలెక్టర్ కార్యాలయ



సమావేశ మందిరంలో నిర్వహించగా కలెక్టర్ వర్చువల్‌గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆడపిల్లల జననాలు తక్కువ నమోదవుతున్న మండలాల్లో స్కానింగ్ సెంటర్లపై మరింత పర్యవేక్షణ చేస్తూ,ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు.

ప్రతి స్కానింగ్ సెంటర్ ఫారం ఎఫ్ తప్పకుండా ఆన్లైన్లో అప్లోడ్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. బాల బాలికలు ఇద్దరూ సమానమేనని, ఆడపిల్లలు పుట్టడం ఒక వరమని ప్రతి ఒక్కరూ గ్రహించాలని చెప్పారు.

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రెటరీ సీనియర్ సివిల్ జడ్జి హరిబాబుమాట్లాడుతూ జిల్లా, డివిజన్, మండల స్థాయిలలో ఈ చట్టం పై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. అన్ లైన్ డిపార్ట్మెంట్ లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే చట్టపరంగా చర్యలు ఉంటాయని, గ్రామీణ ప్రాంతాల్లో కూడా అవగాహన కల్పించే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేయించుకోమని ఎవరైనా బలవంతం చేసినా, ఆడపిల్ల పుట్టిందని వివక్షకు గురిచేసిన వారు డి ఎల్ ఎస్ ఎ టోల్ ఫ్రీ నెంబర్ 15100 కు ఫోన్ చేస్తే వారికి న్యాయ సహాయము సలహా అంజేయబడుతుందని తెలిపారు.

డి ఎం హెచ్ ఓ కె. అనిత మాట్లాడుతూ, జిల్లాలో 138 స్కానింగ్ కేంద్రాలు ఉన్నాయని, వీటిలో 29 ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉన్నట్లు తెలిపారు. స్కానింగ్ కేంద్రాలలో అన్నిచోట్ల జరుగుతున్న ప్రక్రియను పర్యవేక్షణకు సీసీ కెమెరాలు ఏర్పాటు తప్పనిసరిగా అమలుజరుగుచున్నట్లు తెలిపారు. ఈ చట్టాన్ని అతిక్రమించి లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే చట్టపరంగా చర్యలు ,3 నుండి 5 సంవత్సరాలు జైలు శిక్ష ఉంటుందని వివరించారు. అవగాహన లేమి కూడా మహిళ , పురుష జనాభా నిష్పత్తిలో పెద్ద ఎత్తున తేడాలు రావడానికి కారణమన్నారు. డివిజన్ మండల స్థాయిలో నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలలో ఆశా, అంగన్వాడీ కార్యకర్తలు భాగస్వాములు చేస్తున్నట్లు తెలిపారు.

అనంతరం జిల్లా ఎయిడ్స్ నియంత్రణ కమిటీ సమావేశం నిర్వహించారు. హెచ్ ఐ వి నియంత్రణ కోసం పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. హైరిస్క్ గ్రూపులు తరచు పరీక్షలు నిర్వహిస్తూ ముందస్తు నివారణా చర్యల్లో భాగంగా వారికి అవగాహన కల్పించాలని, ప్రచార కార్యక్రమాలైన జానపద కళాజాతలు, వివిధ ప్రచార కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పించాలని కలెక్టర్ స్వప్నిల్ ఆదేశించారు.

ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ, జిల్లాలో హెచ్ఐవి సోకిన వారికి చికిత్స కొరకు మూడు ఏంటి రిట్రో వైరల్ థెరఫీ సెంటర్స్ అందుబాటులో ఉన్నట్లు తెలిపారు . అదే విధంగా 13 రక్త నిల్వ కేంద్రాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష పాటిస్తే జిల్లాలోని మూడు ఏ.ఆర్.టి సెంటర్లు లో గల ఫిర్యాదు బాక్సులలో తమ ఫిర్యాదులను నమోదు చేయవచ్చని అదేవిధంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు .

ఈ సమావేశంలో అదనపు డిఎంహెచ్వో టి. శ్రీకాంత్, డిప్యూటి డి ఎం ఎచ్ ఓ మేరీ కేథరిన్, డిఐఓ రామదాసు, వైద్యాధికారులు,వివిధ ఎన్జీవో సంఘాల ప్రతినిధులు, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నక్సలిజంపై భారత్ నిర్ణయాత్మక పోరాటంపై లోక్‌సభలో శ్రీ అమిత్ షా ప్రసంగాన్ని ప్రజలతో పంచుకున్న ప్రధాని

న్యూఢిల్లీ, మార్చి 31:కేంద్ర హోం మంత్రి శ్రీ అమిత్ షా చేసిన అద్భుత ప్రసంగాన్ని ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రజలతో పంచుకున్నారు. ముఖ్యమైన వాస్తవాలు, చారిత్రక నేపథ్యం, గత దశాబ్ద కాలంగా ప్రభుత్వ కృషికి సంబంధించిన వివరాలన్నీ అందులో ఉన్నాయన్నారు. తిరోగమన మావోయిస్టు భావజాలం కొన్ని దశాబ్దాలుగా అనేక ప్రాంతాల అభివృద్ధిపై ప్రతికూల ప్రభావాన్ని చూపిందని, వామపక్ష అతివాదం ఎందరెందరో యువత భవిష్యత్తును తీవ్రంగా దెబ్బతీసిందని శ్రీ మోదీ వ్యాఖ్యానించారు.

గత పదేళ్ల కాలంలో ఈ ముప్పును సమూలంగా పెకిలించివేయడానికి ప్రభుత్వం నిర్విరామంగా కృషి చేసిందని, అదే సమయంలో అభివృద్ధి ఫలాలు నక్సలిజం ప్రభావిత ప్రాంతాలకు అందేలా చర్యలు తీసుకుందని ఆయన స్పష్టం చేశారు. సుపరిపాలనను మరింత బలోపేతం చేయడంతోపాటు అందరికీ శాంతి, సౌభాగ్యాలను అందించేలా చూడడంపై ప్రభుత్వం నిరంతరం దృష్టి సారిస్తుందని ప్రధానమంత్రి పునరుద్ఘాటించారు.

"హోం మంత్రి శ్రీ అమిత్ షా చేసిన అద్భుత ప్రసంగమిది. ముఖ్యమైన వాస్తవాలు, చారిత్రక నేపథ్యం, గత దశాబ్ద కాలంగా ప్రభుత్వం చేసిన కృషికి సంబంధించిన వివరాలన్నీ ఇందులో ఉన్నాయి.

తిరోగమన మావోయిస్టు భావజాలం కొన్ని దశాబ్దాలుగా అనేక ప్రాంతాల అభివృద్ధిపై ప్రతికూల ప్రభావాన్ని చూపింది. వామపక్ష అతివాదం ఎందరెందరో యువత భవిష్యత్తును నాశనం చేసింది.

గత దశాబ్ద కాలంలో ఈ ముప్పును సమూలంగా పెకిలించివేసేందుకు మా ప్రభుత్వం ఎంతగానో కృషి చేసింది. అదే సమయంలో అభివృద్ధి ఫలాలు నక్సలిజం ప్రభావిత ప్రాంతాలకు చేరేలా చర్యలు తీసుకుంది. సుపరిపాలనను ముందుకు తీసుకెళ్తూ.. అందరికీ శాంతి, సౌభాగ్యాలను అందించడంపై మేం నిరంతరం దృష్టి సారిస్తాం.'

# సంస్కృత సుభాషితాన్ని ప్రజలతో పంచుకున్న ప్రధాన మంత్రి..

న్యూఢిల్లీ, మార్చి 31:స్వాతంత్ర్య యోధుల్లో మహనీయుడు శ్యామ్‌జీ కృష్ణ వర్మ జీవితం మనకు ధైర్య సాహసాలతో పాటు దృఢ సంకల్పానికి సంబంధించిన అసాధారణ స్ఫూర్తిని అందిస్తోందని ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ అన్నారు. "ఇది దేశం పట్ల పౌరులు తమ కర్తవ్యాలను నెరవేర్చాలన్న భావనను కూడా అంకురింప చేస్తోంద"ని శ్రీ మోదీ అన్నారు.

ఈ సందర్భంగా ఒక సంస్కృత శ్లోకాన్ని ప్రధానమంత్రి పంచుకున్నారు. అది ఇలా ఉంది..:

సామాజిక మాధ్యమం 'ఎక్స్' లో ఒక సందేశాన్ని ప్రధానమంత్రి శ్రీ మోదీ పొందుపరుస్తూ -

"స్వాతంత్ర్య యోధులలో మహనీయుడైన శ్యామ్‌జీ కృష్ణ వర్మ జీవితం మనకు సాహసం, దృఢ సంకల్పాల అద్భుత ప్రేరణను అందిస్తోంది. ఇది దేశం పట్ల తమ కర్తవ్యాలను నిర్వహించాలనే భావనను ప్రజలలో అంకురింప చేస్తోంది.

విచిత్రచరితోల్లేఖ చమత్కారిత చేతనమ్

ప్రాప్యతే కిం యశ: శుభ్రమనంగీకృత్య సాహసమ్" అని పేర్కొన్నారు.

# మహావీర్ జయంతి సందర్భంగా గాంధీనగర్‌లోని కోబా తీర్థంలో సామ్రాట్ సంప్రతి మ్యూజియాన్ని ప్రారంభించిన పీఎం

న్యూఢిల్లీ, మార్చి 31:ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ మార్చి 31, 2026న గుజరాత్‌లో పర్యటించనున్నారు. ఉదయం సుమారు 10 గంటలకు గాంధీనగర్‌లో సామ్రాట్ సంప్రతి మ్యూజియాన్ని ప్రధానమంత్రి ప్రారంభిస్తారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తారు. మధ్యాహ్నం సుమారు 12:45 గంటలకు అహ్మదాబాద్‌లోని సనంద్‌లో కేన్స్ సెమికాన్ ప్లాంట్‌ను ప్రారంభించి, అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభను ఉద్దేశించి మాట్లాడతారు. ఆ తర్వాత వావ్-థరాడ్‌లో సాయంత్రం సుమారు 4 గంటలకు రూ. 20,000 కోట్లకు పైగా విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసి, వాటిని జాతికి అంకితం చేస్తారు. అనంతరం అక్కడ కూడా ప్రధానమంత్రి ప్రసంగించనున్నారు.

గాంధీనగర్‌లో పీఎం

మహావీర్ జయంతి సందర్భంగా గాంధీనగర్‌లోని కోబా తీర్థంలో సామ్రాట్ సంప్రతి మ్యూజియాన్ని ప్రధానమంత్రి ప్రారంభిస్తారు. అశోక చక్రవర్తి మనవడు, జైన సంప్రదాయంలో అత్యంత గౌరవనీయుడైన సామ్రాట్ సంప్రతి పేరు మీదుగా ఈ మ్యూజియానికి నామకరణం చేశారు. అహింసా మార్గాన్ని అనుసరిస్తూ జైన మత వ్యాప్తికి ఆయన కృషి చేశారు. జైన మత గొప్ప చారిత్రక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక వారసత్వాన్ని ఈ మ్యూజియం ప్రపంచానికి చాటి చెబుతుంది.

మహావీర్ జైన్ ఆరాధన కేంద్రం ప్రాంగణంలోని ఈ మ్యూజియం.. భారత నాగరికత, సంప్రదాయాల్లోని విశిష్ట అంశాలకు అంకితం చేసిన ఏడు ప్రత్యేక విభాగాలతో ఉంది. ఇది సందర్శకులకు శతాబ్దాల కాలం నాటి జ్ఞానం, వారసత్వాల సమగ్ర సమాచారాన్ని అందిస్తుంది. ఇక్కడి సంప్రదాయ ప్రదర్శనలతో పాటు ఆధునిక డిజిటల్, ఆడియో-విజువల్ సౌకర్యాలు సందర్శకులకు, పరిశోధకులకు, పండితులకు తన్మయత్వంతో కూడిన, ఆకర్షణీయమైన అనుభూతిని కలిగిస్తాయి.

అత్యంత నైపుణ్యంతో చెక్కిన రాతి, లోహ విగ్రహాలు, భారీ తీర్థ పట్టా, యంత్ర పట్టా, సూక్ష్మ చిత్రలేఖనాలు, వెండి రథాలు, నాణేలు, పురాతన రాతప్రతుల వంటివి ఏడు భారీ గ్యాలరీల్లో కొలువుదీరాయి. రెండు వేలకుపైగా అరుదైన నిధులను విశాలమైన హాలులో ప్రదర్శించటం ద్వారా జైనమత పరిణామ క్రమాన్ని, దాని లోతైన సాంస్కృతిక ప్రభావాన్ని కాలక్రమానుసారంగా అర్థం చేసుకునేందుకు సందర్శకులకు ఈ మ్యూజియం తోడ్పడుతుంది.

అహ్మదాబాద్‌లోని సనంద్ జీఐడీసీలో కేన్స్ సెమికాన్ ప్లాంట్‌ను ప్రధానమంత్రి ప్రారంభించనున్నారు. ఇది ఈ యూనిట్‌లో వాణిజ్యపరమైన ఉత్పత్తిని ప్రారంభించటమే కాక, భారత సెమీ కండక్టర్ రంగ ప్రయాణంలో కీలక ఘట్టంగా నిలవనుంది.

అడ్వాన్స్‌డ్ ఇంటెలిజెంట్ పవర్ మాడ్యూల్స్ (ఐపీఎంఎస్) తయారీతో వాణిజ్య ఉత్పత్తి ప్రారంభం కానుంది. ఆటోమోటివ్, పారిశ్రామిక అవసరాలకు అవసరమైన చిన్న, సమర్థవంతమైన, విశ్వసనీయ పవర్ స్విచ్చింగ్ సిస్టమ్స్‌లో ఇవి అత్యంత కీలకమైన భాగాలు. ఒక్కో మాడ్యూల్‌లో ఉండే 17 చిప్స్‌ను కాలిఫోర్నియాకు చెందిన ఆల్ఫా అండ్ ఒమేగా సెమీ కండక్టర్ (ఏఓఎస్) సంస్థకు సరఫరా చేస్తారు. ఈ ప్లాంట్ నిర్మాణం పూర్తయ్యాక రోజుకు 6.33 మిలియన్ల యూనిట్లను ఉత్పత్తి చేసే సామర్థ్యం దీనికి ఉంటుంది.

ఇండియా సెమీ కండక్టర్ మిషన్ (ఐఎస్ఎం)లో భాగంగా కేన్స్ సెమీకాన్ ప్లాంట్ ప్రారంభోత్సవం కీలక ముందడుగు. ఈ పథకం ద్వారా ఆమోదం పొందిన ప్రాజెక్టుల్లో, మైక్రాన్ టెక్నాలజీ తర్వాత వాణిజ్యపరంగా ఉత్పత్తిని ప్రారంభించనున్న రెండో సెమీ కండక్టర్ కేంద్రం ఇదే అవుతుంది.

భారతదేశంలో ఉత్పత్తి దశలోకి అడుగుపెడుతున్న రెండో ఓఎస్ఏటీ/ఏటీఎంపీ (అవుట్‌సోర్స్‌డ్ సెమీకండక్టర్ అసెంబ్లీ అండ్ టెస్ట్ / అసెంబ్లీ, టెస్టింగ్, మార్కింగ్, ప్యాకింగ్) యూనిట్‌గా నిలవటమే ఈ ప్రాజెక్ట్ ప్రత్యేకత. భారత సంతతికి చెందిన ఎలక్ట్రానిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్ సర్వీసెస్ (ఈఎంఎస్) సంస్థ సెమీ కండక్టర్ తయారీ రంగంలోకి రావటాన్ని ఇది సూచిస్తుంది. తద్వారా దేశీయ ఉత్పాదక సామర్థ్యం బలోపేతం అవుతుంది

భారత సెమీ కండక్టర్ తయారీ రంగంలో లోటును భర్తీ చేస్తూ, దేశీయంగా సెమీ కండక్టర్ ప్యాకేజింగ్ సామర్థ్యాన్ని పెంపొందించటానికి ఈ కేంద్రం దోహదపడుతుంది. తద్వారా అత్యాధునిక సాంకేతిక తయారీ రంగంలో స్వావలంబన లక్ష్యాన్ని మరింత ముందుకు తీసుకెళుతుంది.

రూ. 20,000 కోట్లకుపైగా విలువైన పలు అభివృద్ధి పనులకు ప్రధానమంత్రి శంకుస్థాపన చేసి, ప్రారంభోత్సవాలను నిర్వహించి, జాతికి అంకితం చేయనున్నారు. ఇవి విద్యుత్, రైల్వే, రహదారి రవాణా, జాతీయ రహదారులు, ఆరోగ్యం, పట్టణాభివృద్ధి, గిరిజనాభివృద్ధి, గ్రామీణాభివృద్ధి వంటి కీలక రంగాలకు చెందిన ప్రాజెక్టులు.

రూ. 5,100 కోట్లకుపైగా వ్యయంతో నిర్మించిన, ప్రవేశ నియంత్రణ గల అహ్మదాబాద్-ధోలేరా ఎక్స్‌ప్రెస్‌వేను ప్రధానమంత్రి ప్రారంభించనున్నారు. ఈ ఎక్స్‌ప్రెస్‌వే ప్రాంతీయ అనుసంధానతను మెరుగుపరచటంతో పాటు ధోలేరా ప్రత్యేక పెట్టుబడి ప్రాంతం (డీఎస్ఐఆర్)లో పారిశ్రామిక అభివృద్ధికి సహకరిస్తూ, ఆర్థిక వృద్ధికి ఊతమిస్తుంది.

రహదారికి ఇరువైపులా పార్శ్వ మార్గాలతో కూడిన 4-లైన్ల ఇదార్-బదోలి బైపాస్ సెక్షన్ నిర్మాణానికి ప్రధానమంత్రి శంకుస్థాపన చేస్తారు. ఎన్‌హెచ-754కే లోని ధోలవీర-మౌవాన-గావువ-సంతల్పూర్ సెక్షన్ (ప్యాకేజీ-ఎఎ)ను రెండు-లైన్ల రహదారికి ఇరువైపులా పార్శ్వ మార్గాలతో అభివృద్ధి చేసే పనులకు కూడా శంకుస్థాపన చేయనున్నారు. ఈ ప్రాజెక్టులు హైవే మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడమే కాక, ధోలవీర వంటి ప్రముఖ పర్యాటక ప్రాంతాలకు రవాణా సౌకర్యాన్ని మెరుగుపరుస్తాయి. రవాణా సామర్థ్యాన్ని పెంచి, ఆయా ప్రాంతాల సామాజిక-ఆర్థికాభివృద్ధికి ఇవి ఎంతగానో ఉపయోగపడతాయి.

కీలకమైన రహదారి మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు ప్రధానమంత్రి శంకుస్థాపన చేయనున్నారు. వీటిలో గాంధీనగర్-కోబా-ఎయిర్‌పోర్టు రోడ్డులోని భైజీపురా జంక్షన్ వద్ద నిర్మించనున్న ఫ్లైఓవర్ ఒకటి. ఇది ట్రాఫిక్ రద్దీని తగ్గించటమే కాక, ఫ్లైఓవర్ కింద సరైన పార్కింగ్ సౌకర్యాన్ని కూడా కల్పిస్తుంది. గాంధీనగర్-కోబా-ఏరోడ్రామ్ రోడ్డులోని పీడీపీయూ జంక్షన్ వద్ద నిర్మించిన ఫ్లైఓవర్ బ్రిడ్జిని కూడా ప్రధానమంత్రి ప్రారంభిస్తారు. గాంధీనగర్ నుంచి విమానాశ్రయాన్ని కలిపే ఈ రహదారి గుండా రోజూ 1,40,000కుపైగా వాహన రాకపోకలు సాగుతుంటాయి. ఈ నూతన ఫ్లైఓవర్ నిర్మాణంతో అహ్మదాబాద్, గాంధీనగర్ మధ్య సీహెచ్-0 జంక్షన్ నుంచి విమానాశ్రయం వరకు ట్రాఫిక్ రద్దీ లేకుండా ప్రయాణం సాఫీగా సాగుతుంది.

సుమారు రూ.3,650 కోట్ల వ్యయంతో నిర్మించిన కీలక విద్యుత్ సరఫరా ప్రాజెక్టులను ప్రధానమంత్రి ప్రారంభించనున్నారు. వీటిలో ఖావ్డా పూలింగ్ స్టేషన్-2, 4.5 జీడబ్ల్యూ పునరుత్పాదక ఇంధన తరలింపునకు అనుబంధ సరఫరా వ్యవస్థలు ప్రధానమైనవి. ఈ ప్రాజెక్టులు పునరుత్పాదక ఇంధన అనుసంధానాన్ని పటిష్టం చేయటమే కాక, విద్యుత్ సరఫరా సామర్థ్యాన్ని గణనీయంగా పెంచుతాయి.

రైల్వే రంగానికి సంబంధించి కీలక ప్రాజెక్టులను ప్రధానమంత్రి జాతికి అంకితమిస్తారు. వీటిలో రాజ్‌కోట్-కనాలుస్ డబ్లింగ్ ప్రాజెక్టు (111.20 కి.మీ.)లో భాగంగా పూర్తి చేసిన కనాలుస్-జామ్‌నగర్ డబ్లింగ్ ప్రాజెక్టు (28 కి.మీ.), గాంధీధామ్-ఆదిపూర్ సెక్షన్ (10.69 కి.మీ.) నాలుగు లైన్ల విస్తరణ ప్రాజెక్టులున్నాయి. ఈ ప్రాజెక్టుల వల్ల రైల్వే సామర్థ్యం పెరుగుతుంది. రద్దీ తగ్గుతుంది. కార్యకలాపాల సామర్థ్యం మెరుగుపడుతుంది. ప్రయాణికుల రాకపోకలు, సరకు రవాణాను మరింత వేగవంతం చేసేందుకు ఇవి సహకరిస్తాయి.

హిమ్మత్‌నగర్-ఖేద్‌బ్రహ్మ మధ్య పూర్తయిన గేజ్ మార్పిడి ప్రాజెక్టును (54.83 కి.మీ) కూడా ప్రధానమంత్రి ప్రారంభించనున్నారు. ఈ ప్రాంతంలో రైలు అనుసంధానాన్ని మెరుగుపరచటంతో పాటు ప్రయాణికుల రాకపోకలను ఇది సులభతరం చేస్తుంది. ఖేద్‌బ్రహ్మ- హిమ్మత్‌నగర్-అసర్వా రైలు సర్వీసును కూడా ఆయన ప్రారంభిస్తారు.

నగర మౌలిక సదుపాయాలను పెంపొందించటం, జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే లక్ష్యంగా గుజరాత్ వ్యాప్తంగా సుమారు రూ.5,300 కోట్ల విలువైన 44 పట్టణాభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధానమంత్రి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారు. అహ్మదాబాద్‌లోని అసర్వా సివిల్ ఆస్పత్రిలో 858 పడకల రైన్ బసేరా, గాంధీనగర్ సివిల్ ఆస్పత్రి, జీఎంఈఆర్ఎస్ వైద్య కళాశాలలోనూ ఈ తరహా సదుపాయాన్ని ప్రారంభించడంతో పాటు వివిధ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కార్యక్రమాలను ప్రధానమంత్రి ప్రారంభిస్తారు.

పర్యాటక అనుభూతిని మెరుగుపరచటం, సాంస్కృతిక వారసత్వాన్ని ప్రోత్సహించటమే లక్ష్యంగా పటాన్‌లోని రాణి కీ వావ్ వద్ద లైట్ అండ్ సౌండ్ షో, వడ్‌నగర్‌లోని శర్మిష్ట సరసు వద్ద వాటర్ స్క్రీన్ ప్రొజెక్షన్ షో సహా పలు పర్యాటక ప్రాజెక్టులను ప్రధానమంత్రి ప్రారంభించనున్నారు. బనస్కాంతలోని బలరామ్ మహాదేవ్, విశ్వేశ్వర మహాదేవ్ ఆలయాల వద్ద పర్యాటక మౌలిక సదుపాయాల పనులకు శంకుస్థాపన చేస్తారు.

సుమారు రూ.1,780 కోట్ల విలువైన రెండు భారీ నీటి పైప్‌లైన్ ప్రాజెక్టులను ప్రధానమంత్రి జాతికి అంకితమిస్తారు. వీటిలో బనస్కాంతలోని కసారా-దంతివాడ పైప్‌లైన్.. పటాన్, బనస్కాంత జిల్లాల ద్వారా వెళ్లే దింద్రోల్-ముక్తేశ్వర్ పైప్‌లైన్ ప్రాజెక్టులున్నాయి. అంబాజీ, దాని పరిసర గ్రామీణ ప్రాంతాలకు నీటిని సరఫరా చేసే పథకానికి కూడా ప్రధానమంత్రి శంకుస్థాపన చేయనున్నారు. ఈ పథకం ద్వారా బనస్కాంత జిల్లాలోని దాంతా, అమీర్‌గఢ్ తాలూకాల్లోని సుమారు 1.5 లక్షల మందికి ప్రయోజనం చేకూరుతుంది. ఇది అంబాజీ పట్టణంతో పాటు 34 గ్రామాలకు తాగునీటిని అందిస్తుంది. సుమారు రూ.1000 కోట్ల పెట్టుబడి వ్యయంతో గాంధీనగర్‌లో చేపట్టనున్న మూడు సబర్మతీ రివర్‌ఫ్రంట్ విస్తరణ ప్రాజెక్టులకు ప్రధానమంత్రి శంకుస్థాపన చేస్తారు.

అహ్మదాబాద్‌లోని వేజల్‌పూర్‌లో ప్రభుత్వ బాలుర వసతి గృహాన్ని ప్రధానమంత్రి ప్రారంభిస్తారు. గిరిజన విద్యార్థుల ఉన్నత చదువుల సౌకర్యార్థం దీన్ని నిర్మించారు.

# శ్యామ్‌జీ కృష్ణ వర్మ వర్ధంతి సందర్భంగా శ్రద్ధాంజలి ఘటించిన ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, మార్చి 31:భరత మాత వీర పుత్రుడు శ్యామ్‌జీ కృష్ణ వర్మ వర్ధంతి ఈ రోజు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఆయనకు శ్రద్ధాంజలి ఘటించారు. శ్యామ్‌జీ కృష్ణ వర్మ విప్లవాత్మక ఆలోచనలతో స్వాతంత్ర్య ఉద్యమానికి ఒక కొత్త చైతన్యాన్ని అందించారని శ్రీ మోదీ అన్నారు. "ఆయన జీవితం, ఆయన ఆదర్శాలు దేశానికి సేవలను అందించే దిశగా ప్రతి ఒక్క తరానికీ స్ఫూర్తిని ఇస్తున్నాయ"ని శ్రీ మోదీ అన్నారు.

సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఒక సందేశాన్ని ప్రధానమంత్రి శ్రీ మోదీ పొందుపరుస్తూ -

"భరత మాత వీర పుత్రుడు శ్యామ్‌జీ కృష్ణ వర్మ పుణ్యతిథి సందర్భంగా ఆయనకు సాదర నమస్సులు. ఆయన విప్లవాత్మక ఆలోచనలతో స్వాతంత్ర్య ఉద్యమానికి ఒక కొత్త చైతన్యాన్ని అందించారు. ఆయన జీవితం, ఆయన ఆదర్శాలు దేశానికి సేవలను అందించే దిశగా ప్రతి తరం వారికి స్ఫూర్తిని ఇస్తున్నాయ"ని పేర్కొన్నారు.

# పొందూరులో టీబీ ముక్త భారత్ అభియాన్

## -క్యాన్సర్ రోగులకు పోషకాహార కిట్ల పంపిణీ
## -పాల్గొన్న ఎమ్మెల్యే కూన రవికుమార్..

అమరావతి, మార్చి 31:పొందూరు పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో టిబి ముక్త భారత్ అభియాన్




కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా క్యాన్సర్ రోగులకు న్యూట్రిషనల్ కిట్లను స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర పి యూ సి చైర్మన్ కూన రవికుమార్ పంపిణీ చేశారు.

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కూన రవికుమార్, డిఎంఎస్ఎల్ సంస్థ అందించిన ఆర్థిక సహకారంతో క్యాన్సర్ బాధితులకు పోషకాహార కిట్లను అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, క్యాన్సర్, టిబి వంటి వ్యాధులతో బాధపడుతున్న రోగులకు సరైన పోషకాహారం ఎంతో అవసరమన్నారు . ప్రభుత్వం చేపట్టిన టిబి ముక్త భారత్ అభియాన్ ద్వారా ప్రజల్లో అవగాహన పెంపొందిస్తూ, రోగులకు అవసరమైన సహాయ సహకారాలు అందించడానికి కృషి చేస్తున్నామని తెలిపారు.

ఈ సందర్భంగా హాస్పిటల్ లో రోగులకు అందుతున్న సేవలు వైద్యుల హాజరును పరిశీలిస్తూ హాస్పిటల్ అభివృద్ధి కోసం సలహాలు, సూచనలు సేకరిస్తూ హాస్పిటల్ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అభివృద్ధి కావల్సిన నిధులు విడుదలకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, ఆరోగ్య సిబ్బంది, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# గడువు కంటే ముందే 140 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించిన ఎన్‌సీఎల్

న్యూఢిల్లీ, మార్చి 31:సింగ్రాలి కేంద్రంగా పనిచేస్తున్న కోల్ ఇండియా ప్రధాన అనుబంధ సంస్థ నార్తర్న్ కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్ (ఎన్‌సీఎల్) 140 మిలియన్ టన్నుల వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన గడువు కంటే ముందే 2026 మార్చి 30న (మొదటి షిఫ్ట్ తర్వాత) ఈ ఘనతను సొంతం చేసుకుంది. అత్యాధునిక యంత్రాలతో కూడిన 10 ఓపెన్‌కాస్ట్ గనుల ద్వారా దశాబ్ద కాలంగా వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను ఎన్‌సీఎల్ విజయవంతంగా చేరుకుంటోంది. అద్భుతమైన పనితీరను కనబరుస్తూ, తన వారసతాన్ని నిలకడగా కొనసాగిస్తోంది.

కోల్ ఇండియా లిమిటెడ్ ప్రధాన అనుబంధ సంస్థగా ఉన్న నార్తర్న్ కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్.. దేశ ఇంధన భద్రతను కాపాడటంలో కీలకంగా వ్యవహరిస్తుంది. ప్రస్తుత ఇంధన పరిస్థితుల్లో దేశీయంగా ఉత్పత్తి అయ్యే బొగ్గు భారత విద్యుత్ రంగానికి మరోసారి నమ్మదగిన వెన్నెముకగా నిరూపితమైంది.

# గ్రామీణ పర్యాటక అభివృద్ధిలో ఎదురుమొండి మార్గదర్శి

## -ఎదురుమొండిలో రివర్ వ్యూ ఎకో పార్క్, షెల్టర్ ప్రారంభించిన ఎమ్మెల్యే
## -సీసీ రోడ్డు ప్రారంభించిన ఎమ్మెల్యే

అమరావతి, మార్చి 31: గ్రామీణ పర్యాటక అభివృద్ధిలో రాష్ట్రానికి మార్గదర్శిగా ఎదురుమొండి గ్రామం నిలుస్తోందని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. మంగళవారం నాగాయలంక



మండలం ఎదురుమొండిలో దీవి ముఖద్వారం వద్ద గ్రామ పంచాయతీ నిధులు రూ.2.50 లక్షలతో ఏర్పాటు చేసిన రివర్ వ్యూ ఎకో పార్క్, రూ.లక్షన్నరతో నిర్మించిన ప్రయాణికుల షెల్టర్లను ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ పర్యాటకానికి ఎదురుమొండి నాంది పలికిందన్నారు. పర్యాటక అభివృద్ధి అంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే చేయాలనే భావనకు వెళ్లకుండా, తక్కువ ఖర్చులో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరికి ఆహ్లాదాన్ని కలిగించేలా ఈ రివర్ వ్యూ ఎకో పార్క్ నిర్మించటం శుభ పరిణామం అన్నారు.ఎదురుమొండి గ్రామ పంచాయతీ కనబరిచిన స్ఫూర్తితో నియోజకవర్గంలో కృష్ణానది ఒడ్డున ఉన్న గ్రామ పంచాయతీలన్నీ ఈ తరహాలో రివర్ వ్యూ పార్కులు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. కృష్ణానది ఒడ్డున ఉండే సహజ సిద్ధమైన ఆహ్లాదభరిత వాతావరణాన్ని ప్రతి ఒక్కరూ ఆస్వాదించేలా పార్క్ ఏర్పాటు జరిగిందన్నారు. ప్రకృతి రమణీయమైన ప్రదేశంగా ఉన్న ఎదురుమొండిలో ఇలాంటి పార్క్, షెల్టర్ ఏర్పాటు చేసిన గ్రామ పంచాయతీ సర్పంచ్ కన్నా సుధా కీర్తన, పంచాయతీ కార్యదర్శి ఆది అశోక్ లను అభినందించారు.

అనంతరం ఎదురుమొండి పంచాయతీ బ్రహ్మయ్య గారి మూలలో ఉపాధి నిధులు రూ.6.85లక్షలతో నిర్మించిన 106 మీటర్ల రోడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ చిలకలపూడి పాపారావు, జనసేన జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరావు, టీడీపీ తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు తలశిల స్వర్ణలత, జనసేన పార్టీ నాయకులు బచ్చు వెంకట్ నాథ్ ప్రసాద్, పార్టీ రాష్ట్ర మత్స్యకార విభాగం కార్యదర్శి లంకె యుగంధర్, మాజీ ఎంపీపీ కన్నా నాగరాజు, ఎంపీడీఓ కే.చంద్రశేఖర్, సర్పంచ్ కన్నా సుధా కీర్తన, పంచాయతీ కార్యదర్శి ఆది అశోక్, నీటి సంఘం అధ్యక్షులు నాయుడు బాబూరావు, వైస్ ఎంపీపీ మోకా నాగ ప్రసాద్, ఫిషర్ మెన్ సొసైటీ అధ్యక్షులు చెన్ను వెంకటేశ్వరరావు, పీఏసీఎస్ అధ్యక్షులు కొక్కిలిగడ్డ నాగరాజు, మాజీ సర్పంచ్ నాయుడు మస్తాన్ రావు, మాజీ నీటి సంఘ అధ్యక్షులు సైకం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ సహకార విధానం-2025 అమలును వేగవంతం చేసేందుకు న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జాతీయ సదస్సు నిర్వహణ

న్యూఢిల్లీ, మార్చి 31:గౌరవ ప్రధానమంత్రి "సహకార్ సే సమృద్ధి" దార్శనికతను వేగవంతం చేయటానికి, జాతీయాభివృద్ధికి కీలక ఇంజిన్‌గా సహకార రంగాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి శ్రీ అమిత్ షా నాయకత్వంలో నేడు న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో "జాతీయ సహకార విధానం-2025 అమలు మార్గాలు, భవిష్యత్ కార్యాచరణ" ఇతివృత్తంతో జాతీయ సదస్సును నిర్వహించారు. ఈ సదస్సును భారత ప్రభుత్వ సహకార మంత్రిత్వ శాఖ, "త్రిభువన్" సహకార విశ్వవిద్యాలయం (టీఎస్‌యూ) సంయుక్తంగా నిర్వహించాయి. ఈ నూతన విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయటంపై దేశవ్యాప్తంగా ఉన్న విధాన రూపకర్తలు, సహకార సంస్థల ప్రతినిధులు, నిపుణులు, భాగస్వాములు పాల్గొని చర్చించారు.

భారత సామాజిక-ఆర్థిక వ్యవస్థలో సహకార ఉద్యమం కీలక ఆధారంగా నిలిచిందని, దశాబ్దాలుగా గ్రామీణ ప్రాంతాలను శక్తిమంతం చేయటంలో కీలక పాత్ర పోషించిందని కేంద్ర సహాయమంత్రి శ్రీ క్రిషన్ పాల్ గుర్జర్ తెలిపారు. మారుతున్న కాలం, పెరుగుతున్న గ్రామీణాభివృద్ధి కాంక్ష, మారుతున్న ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా జాతీయ సహకార విధానం-2025 సమగ్ర, భవిష్యత్ ప్రణాళికతో రోడ్‌మ్యాప్‌ను అందిస్తుందని ఆయన చెప్పారు. దేశ ఆర్థికవృద్ధికి రెండో ఇంజిన్‌గా సహకార రంగం నిలిచేలా ఈ విధానం నిర్ణయాత్మక పాత్ర పోషిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. సహకార సంఘాల ద్వారా సమ్మిళిత అభివృద్ధిని వేగవంతం చేయటం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు నూతనోత్తేజం అందించటం, 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్ నిర్మాణంలో గణనీయమైన సహకారాన్ని అందించటమే ఈ విధాన ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

దేశవ్యాప్తంగా 17 సమావేశాలు, 4 ప్రాంతీయ కార్యశాలలు నిర్వహించిన 48 మంది సభ్యుల జాతీయ కమిటీ అందించిన సూచనల మేరకు, సుదీర్ఘ సంప్రదింపుల అనంతరం ఈ విధానాన్ని రూపొందించినట్లు కేంద్ర సహకార శాఖ సహాయమంత్రి వెల్లడించారు.

ఈ విధానంలోని కీలక అంశాల గురించి వివరిస్తూ.. సహకార సంస్థల మూలాలను బలోపేతం చేయటం, సహకార సంఘాలను విస్తరించటం, క్రియాశీలక వ్యాపార వ్యవస్థను అభివృద్ధి చేయటం, పారదర్శకమైన, వృత్తిపరమైన నిర్వహణను నిర్ధారించటం, సభ్యుల ప్రయోజనాలే కీలకంగా వ్యవహరించటం, నూతన రంగాలకు విస్తరించటంతో పాటు యువత భాగస్వామ్యాన్ని ప్రోత్సహించాలని స్పష్టం చేశారు. సహకార ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయటానికి సొంత సహకార విధానాలను రాష్ట్రాలు రూపొందించుకోవాలని సూచించారు.

జాతీయ సహకార విధానం-2025కి అనుగుణంగా సహకార మంత్రిత్వ శాఖ చేపట్టిన పలు విప్లవాత్మక మార్పులను శ్రీ క్రిషన్ పాల్ గుర్జర్ స్పష్టం చేశారు. ఇందులో భాగంగా పీఏసీఎస్‌లను బహుముఖ ఆర్థిక యూనిట్లుగా మార్చటం, అవి 25కు పైగా కార్యకలాపాలను నిర్వహించేలా వీలు కల్పించడం, "త్రిభువన్" సహకార విశ్వవిద్యాలయ స్థాపన, శ్వేత విప్లవం 2.0 ప్రారంభం, జాతీయ సహకార డాటాబేస్ ఏర్పాటు, సహకార ర్యాంకింగ్ వ్యవస్థ, భారత్ టాక్సీ వంటి వినూత్న కార్యక్రమాలున్నాయని తెలిపారు. నూతన విధానాన్ని నిర్ణీత కాలవ్యవధిలో సమర్థవంతంగా అమలు చేయటానికి ఈ సదస్సు కీలకంగా మారుతుందని, సహకార రంగానికి సరికొత్త దిశానిర్దేశం చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు

ఈ సందర్భంగా సహకార మంత్రిత్వ శాఖ కార్యదర్శి డాక్టర్ ఆశిష్ కుమార్ భుటానీ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా 80,000లకు పైగా పీఏసీఎస్‌ల డిజిటలీకరణ జరుగుతున్నట్లు తెలిపారు. వీటిని బహుళ ప్రయోజనకర, వ్యాపార ఆధారిత, సమర్థవంతమైన సంస్థలుగా మార్చటమే దీని లక్ష్యమని చెప్పారు. పీఏసీఎస్ స్థాయిలో నిల్వ సౌకర్యాల వికేంద్రీకరణ, రైతులకు గిట్టుబాటు ధర లభించేలా చూడటం, పంట కోత అనంతర నష్టాలను తగ్గించటం, రవాణా ఖర్చులను తగ్గించటం వంటివి మంత్రిత్వ శాఖ ప్రాధాన్యతలని స్పష్టం చేశారు.

# భారతీయుల్లో పెరుగుతున్న నిద్రలేమి సమస్య..

# జాగ్రత్తలు తీసుకోకపోతే సమస్యలు తప్పవు..

హైదరాబాద్, మార్చి 31: బిజీ జీవనశైలి, కఠినమైన డెడ్‌లైన్లు, టెక్నాలజీ అధిక వినియోగం, చదువు, సామాజిక ఒత్తిళ్లు నిద్ర నాణ్యతను, పరిమాణాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. ముఖ్యంగా యువతలో నిద్రలేమి సమస్య రోజురోజుకీ పెరుగుతోంది. చాలా మంది అవసరమైన నిద్రకు ప్రాధాన్యం ఇవ్వకుండా ఇతర పనులను ముందుకు తీసుకెళ్లడం వల్ల రాత్రిళ్లు ఆలస్యంగా నిద్రపోతున్నారు. ప్రపంచవ్యాప్తంగా సుమారు ప్రతి ముగ్గురిలో ఒకరికి ఇన్సోమ్నియా (నిద్రలేమి) లక్షణాలు ఉన్నాయని అధ్యయనాలు చెబుతున్నాయి. మహిళల్లో ఈ సమస్య మరింత ఎక్కువగా కనిపిస్తోంది. పురుషులలో 29% మంది నిద్రపట్టక ఇబ్బంది పడుతుంటే, మహిళల్లో అది 38% వరకు ఉంది. చిన్న సమస్యగా తీసుకునే నిద్రలేమి వాస్తవానికి పెద్ద ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. ఒక్కరోజు సరైన నిద్ర లేకపోయినా దాని ప్రభావం వెంటనే కనిపిస్తుంది. దృష్టి లోపం, ఏకాగ్రత తగ్గడం, చిరాకు, ఒత్తిడి పెరగడం, తలనొప్పులు, అలసట వంటి లక్షణాలు కనిపిస్తాయి. అంతేకాకుండా, రోడ్డు ప్రమాదాలు వంటి భద్రతా సమస్యలు కూడా పెరుగుతాయి.



**అధిక బరువు, టైప్ 2 డయాబెటిస్..**

దీర్ఘకాలంగా రోజుకు 7 గంటల కంటే తక్కువ నిద్రపోవడం తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. గుండె సంబంధిత వ్యాధులు, అధిక రక్తపోటు, కొలెస్ట్రాల్, హార్ట్ అటాక్, స్ట్రోక్ వంటి సమస్యలు ఎక్కువయ్యే ప్రమాదం ఉంది. నిద్ర శరీరంలోని రక్తపోటు నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తుంది. అంతేకాకుండా మెటబాలిక్ సమస్యలపైనా నిద్ర ప్రభావం చూపుతుంది. ఆకలిని నియంత్రించే గ్రెలిన్, లెప్టిన్ హార్మోన్ల సమతుల్యత నిద్రపై ఆధారపడి ఉంటుంది. నిద్రలేమి వల్ల ఆకలి పెరగడం, బరువు పెరగడం, స్థూలకాయం, టైప్-2 మధుమేహం వచ్చే ప్రమాదం పెరుగుతుంది. నిద్రలేమి రోగనిరోధక శక్తిని కూడా బలహీనపరుస్తుంది. నిద్ర సమయంలో శరీరం సైటోకైన్స్ అనే పదార్థాలను ఉత్పత్తి చేస్తుంది, ఇవి ఇన్ఫెక్షన్లను ఎదుర్కొనేందుకు అవసరం. సరైన నిద్ర లేకపోతే జలుబు, ఫ్లూ వంటి వ్యాధులు సులభంగా వస్తాయి, కోలుకోవడానికి ఎక్కువ సమయం పడుతుంది.

**మానసిక ఆరోగ్యంపైనా ప్రభావం..**

మానసిక ఆరోగ్యంపై కూడా నిద్ర ప్రభావం గణనీయంగా ఉంటుంది. నిద్రలేమి డిప్రెషన్, ఆందోళన, బైపోలార్ డిజార్డర్ వంటి సమస్యలను పెంచుతుంది. ఇదే సమయంలో ఈ మానసిక సమస్యలు కూడా నిద్రను దెబ్బతీస్తాయి. ఇక మెదడు ఆరోగ్యానికి నిద్ర చాలా అవసరం. నిద్ర సమయంలో మెదడులోని టాక్సిన్లు, ముఖ్యంగా అల్జీమర్స్‌కు కారణమయ్యే బీటా-అమైలాయిడ్ తొలగించబడుతుంది. సరైన నిద్ర లేకపోతే ఈ ప్రక్రియ దెబ్బతిని న్యూరో డిజెనరేటివ్ వ్యాధుల ప్రమాదం పెరుగుతుంది. ప్రజల ఆరోగ్యంపైనా నిద్ర ప్రభావం ఉంది. హార్మోన్ల ఉత్పత్తి సరైన స్థాయిలో ఉండాలంటే మంచి నిద్ర అవసరం. దీర్ఘకాల నిద్రలేమి వల్ల పురుషులు, మహిళల్లో ఫెర్టిలిటీ సమస్యలు తలెత్తే అవకాశాలు ఉన్నాయి. అంతేకాకుండా నిద్ర నాణ్యత తగ్గిందని గుర్తించే లక్షణాలు కూడా ఉన్నాయి. ఉదయం లేవగానే అలసటగా ఉండటం, తలనొప్పులు, చిరాకు, ఏకాగ్రత లోపం, ఆకలి పెరగడం, కళ్ల కింద నల్లటి వలయాలు, నిద్రపట్టకపోవడం, మధ్యలో మేలుకోవడం, పగటి సమయంలో అధిక నిద్ర రావడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. కనుక నిద్ర నాణ్యతను మెరుగుపరుచుకోవడం చాలా అవసరమని వైద్యులు చెబుతున్నారు.

**కొన్ని సూచనలు పాటించాలి..**

నిద్ర నాణ్యత మెరుగుపరచడానికి కొన్ని సులభమైన సూచనలు పాటించాలి. ప్రతిరోజూ ఒకే సమయానికి పడుకోవడం, లేవడం అలవాటు చేసుకోవాలి. గది చల్లగా, నిశ్శబ్దంగా ఉండేలా చూడాలి. పడుకునే ముందు ఒక గంటపాటు మొబైల్, టీవీ వాడకం తగ్గించాలి. రాత్రి సమయంలో ఎక్కువగా తినడం, కాఫీ, మద్యం తీసుకోవడం మానుకోవాలి. ధ్యానం, యోగా వంటి రిలాక్సేషన్ పద్ధతులు ఉపయోగపడతాయి. నియమిత వ్యాయామం కూడా నిద్రకు సహాయపడుతుంది. నిద్రను నిర్లక్ష్యం చేయడం ఆరోగ్యానికి తీవ్రమైన ప్రమాదాలను కలిగిస్తుంది. రోజువారీ పనితీరు మెరుగుపడాలంటేనే కాదు, దీర్ఘకాలిక ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే కూడా సరైన నిద్ర చాలా అవసరమని వైద్యులు సూచిస్తున్నారు.

# 13 భాషల్లో అందుబాటులోకి ఆయుర్వేద పరిశోధనలు... అనువాదిని ఏఐతో సీసీఆర్ఏఎస్ ఒప్పందం

న్యూఢిల్లీ, మార్చి 31: భాషాపరమైన అవరోధాలను అధిగమించి, సాక్ష్యాధారాలతో కూడిన ఆయుర్వేద సమాచారాన్ని అందరికీ అందుబాటులోకి తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం ఒక చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. ఆయుష్ మంత్రిత్వ శాఖ పరిధిలోని కేంద్ర ఆయుర్వేద విజ్ఞాన పరిశోధనా మండలి (సీసీఆర్ఏఎస్), కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖకు చెందిన అఖిల భారత సాంకేతిక విద్యా మండలి (ఏఐసీటీఈ) రూపొందించిన 'అనువాదిని ఏఐ' వేదికతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. దేశవ్యాప్తంగా సాక్ష్యాధారాలతో కూడిన ఆయుర్వేద పరిజ్ఞానాన్ని ప్రజలకు చేరవేయడమే ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యం. ఈ ఒప్పందం ప్రకారం సీసీఆర్ఏఎస్ నిర్వహించిన పరిశోధన ఫలితాలు, విద్యా సంబంధిత సమాచారాన్ని హిందీతో సహా మొత్తం 13 ప్రాంతీయ భాషల్లోకి అనువదించడానికి 'అనువాదిని ఏఐ' సహాయపడుతుంది. దీని ద్వారా సాక్ష్యాధారాలతో కూడిన ఆయుర్వేద విజ్ఞానం దేశంలోని ప్రతి మూలకు చేరవేయడం సాధ్యమవుతుంది.

అధునాతన భాషా సాంకేతికత, దేశ సంప్రదాయ వైద్య విజ్ఞానాల అపూర్వ కలయికకు నిదర్శనంగా నిలిచిన ఈ ఒప్పందంపై సీసీఆర్ఏఎస్ డైరెక్టర్ జనరల్ ప్రొఫెసర్ వైద్య రబినారాయణ్ ఆచార్య, అనువాదిని ఏఐ ముఖ్య కార్యనిర్వాహక అధికారి డాక్టర్ బుద్ధ చంద్రశేఖర్ సంతకాలు చేశారు.

కృత్రిమ మేధ ద్వారా సాంకేతిక, శాస్త్రీయ, ప్రభుత్వ పాలనకు సంబంధించిన విజ్ఞానాన్ని వివిధ భారతీయ, విదేశీ భాషల్లోకి అనువదించడంపై అనువాదిని ఏఐ దృష్టి సారిస్తుంది. భాషాపరమైన లేదా ప్రాంతీయ నేపథ్యంతో సంబంధం లేకుండా, పరిశోధన ఆధారిత, విశ్వసనీయమైన సమాచారం పౌరులందరికీ అందుబాటులో ఉండేలా చూడటమే దీని ప్రధాన లక్ష్యం.

సీసీఆర్ఏఎస్ దేశంలోని 25 రాష్ట్రాల్లో 30 సంస్థలను కలిగి ఉంది. ఇది ఆయుర్వేద శాస్త్రాల్లో శాస్త్రీయ పరిశోధనలను నిర్వహించి ప్రచురిస్తుంది. దీని ప్రధాన ప్రచురణల్లో ఒకటైన త్రైమాసిక పరిశోధన పత్రిక 'సీసీఆర్ఏఎస్ బులెటిన్ తోపాటు ఇతర సమాచార, విద్యా, ప్రసార విషయాలను ప్రస్తుతం ప్రధానంగా ఆంగ్లంలోనే ప్రచురిస్తుంది. ఈ ఒప్పందం ద్వారా సంబంధిత పరిశోధన ఫలితాలను, విద్యా వనరులను 13 ప్రాంతీయ భాషల్లోకి అనువదించడాన్ని 'అనువాదిని ఏఐ' సులభతరం చేస్తుంది. ఇది ప్రామాణికమైన ఆయుర్వేద సమాచారాన్ని విస్తృత స్థాయిలో ప్రజలకు చేరవేయడమే కాకుండా తప్పుడు సమాచారం వ్యాప్తి చేందే అవకాశాన్ని తగ్గించడానికి సహాయపడుతుంది.

ఈ సందర్భంగా సీసీఆర్ఏఎస్ డైరెక్టర్ జనరల్ ప్రొఫెసర్ రబినారాయణ్ ఆచార్య మాట్లాడుతూ.. ఆయుర్వేద పరిశోధన ఫలాలు కేవలం విద్యావేత్తలకే పరిమితం కాకుండా, దేశవ్యాప్తంగా ఉన్న సామాన్య ప్రజలకు సైతం వారి మాతృభాషల్లో అందాలన్న తమ నిబద్ధతకు ఈ భాగస్వామ్యం నిదర్శనమని పేర్కొన్నారు.

సాంకేతికత సాయంతో విజ్ఞానాన్ని ప్రజలకు మరింత చేరువ చేస్తూ, అందరికీ సమాన అవకాశాలు కల్పించి సాధికారతను అందించేందుకే అనువాదిని ఏఐ వేదికను ప్రత్యేకంగా అభివృద్ధి చేసినట్లు ఆ సంస్థ ముఖ్య కార్యనిర్వహణ అధికారి డాక్టర్ బుద్ధ చంద్రశేఖర్ పేర్కొన్నారు.

భవిష్యత్తులో ఈ కార్యక్రమాన్ని విదేశీ భాషలకు కూడా విస్తరించే అవకాశం ఉంది. ముఖ్యంగా ఆయుష్ మంత్రిత్వ శాఖ, సీసీఆర్ఏఎస్ సంయుక్తంగా ఆయుష్ ఛైర్స్ (ఆయుష్ ప్రత్యేక అధ్యాపక పదవులు) ఏర్పాటు చేసిన దేశాల భాషలతో ఈ ప్రక్రియ ప్రారంభం కానుంది. తద్వారా ప్రామాణికమైన ఆయుర్వేద జ్ఞానం ప్రపంచవ్యాప్తంగా అందరికీ అందుబాటులోకి రానుంది.

# ఎమ్మిగనూరులో ఉద్రిక్తత..

## చేనేత సహకార సర్వ సభ్య సమావేశాన్ని నిరసన సెగ
## భారీ పోలీసు బందోబస్తు
## ఆప్కోలో విలీనాన్ని వ్యతిరేకిస్తూ 210 మంది సంతకాలు
## బిక్షమెత్తు కుంటాం కాని వీలీనాన్ని ఒప్పుకోం

అమరావతి, మార్చి 31:ఎమ్మిగనూరులో మంగళవారం తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఎమ్మిగనూరు చేనేత సహకార ఉత్పత్తి, విక్రయ సంఘం సర్వసభ్య సమావేశం నేపథ్యంలో పట్టణంలో టెన్షన్ వాతావరణం నెలకొంది. ఈ సమావేశం అజెండాలో ఉన్న మూడవ అంశంపై గత కొన్నిరోజులుగా చేనేత ల్లో, చేనేత కళాకారుల్లో వివాదం రాజుకోవడమే ఇందుకు కారణం. ఎమ్మిగనూరు చేనేత వస్త్ర విక్రయశాలలను ఆప్కోలో విలీనం చేయాలన్న ప్రతిపాదనను అజెండాలో చేర్చడంపై సహకార సంఘం సభ్యులు తీవ్రంగా మండిపడుతున్నారు.

ఈ విలీన నిర్ణయాన్ని మొదటి నుంచి వ్యతిరేకిస్తున్న నేతన్నలు నేటి సమావేశంలో తమ నిరసన గళాన్ని వినిపించేందుకు సిద్ధమయ్యారు. ఈ విలీన వ్యతిరేక పోరాటానికి రాజకీయ మద్దతు కూడా లభించింది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త బుట్టా రేణుక వందలాది మంది అనుచర గణంతో, వామపక్ష (సిపిఐ), కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు సభ్యులకు అండగా నిలిచారు. ప్రజా సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఉద్యమంలో భాగస్వామ్యం అయ్యాయి.

ఆసక్తికరమైన విషయమేమిటంటే కేవలం ప్రతిపక్షమే కాకుండా కూటమి ప్రభుత్వంలోని ఒక వర్గం కూడా ఈ విలీనాన్ని వ్యతిరేకిస్తుండటం గమనార్హం. టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాచాని సోమనాథ్, మాజీ కౌన్సిలర్ కోనేరు నాగేంద్ర ప్రసాద్ తమ అనుచర గణంతో నిరసన తెలిపారు. బీజేపీ పట్టణ అధ్యక్షుడు దయాసాగర్, తదితరులు విలీనం పేరుతో చేనేత సంఘం ఆస్తులను ఆప్కో పరం చేయవద్దని బహిరంగంగా డిమాండ్ చేశారు. సర్వసభ్య సమావేశం జరగకుండా అడ్డుకుంటామని వైసీపీ శ్రేణులు, నేతన్నలు, కూటమి లోని ఓ వర్గం, ఇతర ప్రతిపక్షాలు హెచ్చరించడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు.

ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సమావేశం ప్రాంగణంతో పాటు పట్టణంలోని ప్రధాన కూడళ్లలో భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. ఇందు కోసం కర్నూలు నుండి ప్రత్యేక బలగాలను రప్పించారు. ఈ పరిణామాల నేపథ్యంలో సమావేశం ప్రత్యేక అధికారి ఆదోని సబ్ కలెక్టర్ అజయ్ కుమార్ అధ్యక్షత, చేనేత జౌళి శాఖ ఏడీ నాగరాజ రావు ఆధ్వర్యంలో ప్రారంభించారు. ముందుగా అజెండా అంశాన్ని చదివి వినిపించారు. మూడవ అంశం చేనేత సహకార ఎంపోరియంలను ఆప్కోలో విలీన ప్రతిపాదనను చదువగానే ఒక్కసారిగా వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

ఈ విషయం పై హ్యాండ్లూం ఏడీ వివరణ ఇస్తూ ఇది విలీనం కాదని ఆప్కోతో కలసి విక్రయాలు జరువడమేనని స్పష్టతను ఇచ్చారు. అయినా సభ్యులు ససేమిరా అంటూ ఫ్లకార్డ్ లు ప్రదర్శించారు. బిక్షమెత్తు కుంటారు కాని విలీనాన్ని ఒప్పుకోము అని తెగేసి చెప్పారు. అనంతరం తీర్మానం అంశాలు ఆమోదం, వ్యతిరేకం పై సంతకాలు సేకరించారు. ఇందులో ఆప్కోలో విలీనం కు వ్యతిరేకంగా 210 మంది సభ్యులు సంతకాలు చేశారు.

కేవలం 15 మంది తమ అభిప్రాయాలను తెలపలేదు. ఈ కార్యక్రమం జరుగుతూ ఉండగా వైసీపీ నియోజకవర్గ ఇంచార్జ్ సైతం ఇంతకాలం మౌనంగా ఉండి సహకార సంఘం ముందు బైఠాయించడం గమనార్హం. ఈ కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పట్టణ సిఐ శ్రీనివాసులు ప్రత్యేక పోలీసు బృందంతో గట్టి బందోబస్తు నిర్వహించారు. ఈ సమావేశంలో సహకార సంఘ అకౌంటెంట్, సభ్యులు పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమానికి సింగరేణి ప్రాధాన్యం : విజయభాస్కర్ రెడ్డి



నల్గొండ, మార్చి 31: సింగరేణి యాజమాన్యం కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ విజయభాస్కర్ రెడ్డి అన్నారు. శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా మాదారం టౌన్ షిప్ లోని కోదండ రామాలయంలో జరుగుతున్న పూజా కార్యక్రమంలో మంగళవారం జీఎం దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీతారామ కళ్యాణ మహోత్సవం వేడుకలు ప్రారంభమైనప్పటి నుంచి నేటి వరకు ఎంతో భక్తిశ్రద్ధలతో ప్రతిరోజు పూజా కార్యక్రమాలను నిర్వహించడం ఎంతో సంతోషకరమన్నారు.

మానసిక ప్రశాంతత కోసం ప్రతి రోజు ఉదయం, సాయంత్రం వేళలో దేవాలయాలను సందర్శించడం ఎంతో మంచిది అన్నారు. ఇంత మంచి కార్యక్రమానికి రావడం మర్చిపోలేని జ్ఞాపకం అన్నారు. ఆలయ పూజారి ముద్దు అవధూత శర్మ జీఎం దంపతులతో పాటు బెల్లంపల్లి ప్రాజెక్టు అధికారి ఉమాకాంత్ దంపతులకు వేదమంత్రాలతో ఆశీర్వచనం అందజేశారు. ఈ పూజా కార్యక్రమాలకు తిలకించడానికి సుదూర ప్రాంతాల నుంచి ఎంతోమంది భక్తులు హాజరు అయ్యారు.

# దేశాలతో సాంస్కృతిక, నాగరిక సంబంధాల బలోపేతం లక్ష్యంగా కార్యక్రమాలు

న్యూఢిల్లీ, మార్చి 31:సాంస్కృతిక ఒప్పందాలను కుదుర్చుకోవడం, సాంస్కృతిక ఆదానప్రధాన కార్యక్రమాలు, సాంస్కృతిక సహకారంపై అవగాహన ఒప్పందాలు మొదలైనవాటితోపాటు జీ20, బ్రిక్స్, ఎస్‌సీవో, సార్క్ వంటి బహుపాక్షిక సాంస్కృతిక వేదికలకు ఆతిథ్యమివ్వడం, వాటిలో భాగస్వామ్యం వహించడం ద్వారా... సాంస్కృతిక శాఖ భారతీయ కళలకు, సంస్కృతికి ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం కల్పిస్తూ విదేశాలతో సాంస్కృతిక సంబంధాలను బలోపేతం చేస్తోంది. అంతర్జాతీయ భాగస్వామ్య పథకాన్ని కూడా నిర్వహించిన సాంస్కృతిక శాఖ.. దాని ద్వారా విదేశాల్లో భారతీయ పండుగలను నిర్వహించడంతోపాటు, భారత రాయబార కార్యాలయాల ద్వారా వివిధ దేశాల్లో ఉన్న భారత్ - విదేశీ మిత్ర సాంస్కృతిక సమాజాలకు గ్రాంట్లను అందిస్తోంది.

అంతేకాకుండా విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ పరిధిలోని సంస్థ అయిన భారత సాంస్కృతిక సంబంధాల మండలి (ఐసీసీఆర్) కూడా సాంస్కృతిక కేంద్రాల ద్వారా విదేశాల్లో భారతీయ సంస్కృతికి ప్రాచుర్యం కల్పిస్తోంది.

కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ 'జ్ఞాన భారతం' అనే జాతీయ స్థాయి కార్యక్రమాన్ని ప్రారంభించింది. రాతప్రతుల పునరావిష్కరణ, సంరక్షణ, డిజిటలీకరణలతోపాటు.. సజీవ వైజ్ఞానిక వనరులుగా భవిష్యత్ తరాలకు జాతీయ డిజిటల్ భాండాగారంలో వాటిని అందుబాటులో ఉంచడం కోసం దీన్ని ప్రారంభించారు. క్రమబద్ధమైన సర్వే - ప్రామాణీకరణ, వైజ్ఞానిక సంరక్షణ, డిజిటలీకరణ, ప్రచురణలతోపాటు జాతీయ డిజిటల్ భాండాగారాన్ని (నేషనల్ డిజిటల్ రిపోజిటరీ - ఎన్డీఆర్) ఏర్పాటు చేయడం ద్వారా.. దేశంలోని రాతప్రతుల పరంపరను సంరక్షించడం, పునరుజ్జీవింపజేయడం ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యం. పరిశోధన, విద్యా పరమైన ప్రయోజనాలతోపాటు ప్రజల భాగస్వామ్యం కోసం కూడా అవి అందుబాటులోకి వస్తాయి.

ఇతర దేశాలతో కలిసి ఉమ్మడి కార్యక్రమాలను ఐసీసీఆర్ నిర్వహిస్తుంది. విదేశాల్లోని భారతీయ రాయబార కార్యాలయాలు/ సంబంధిత అధికారులతో సంప్రదింపుల ద్వారా.. అక్కడి విశ్వవిద్యాలయాల్లో భారతీయ అధ్యయన పీఠాలను ఐసీసీఆర్ ఏర్పాటు చేస్తుంది. ఈ భారతీయ అధ్యయన పీఠాలు భారతీయ నాగరికత అధ్యయనంపై విదేశీ యువతను ప్రోత్సహించడంతోపాటు.. భారత సాంస్కృతిక వారసత్వం పట్ల లోతైన అవగాహనను కలిగిస్తాయి. అదేవిధంగా ప్రపంచ స్థాయి విద్యా, మేధోపరమైన, సాంస్కృతిక సంబంధాలను బలోపేతం చేయడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయి. గత మూడేళ్లుగా వివిధ కళారూపాలకు చెందిన 210 సాంస్కృతిక బృందాలను ఐసీసీఆర్ పలు దేశాలకు పంపింది. ఏటా 192 దేశాలకు చెందిన విద్యార్థులకు యోగా, ఆయుర్వేదం సహా.. భారత్‌లో అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్, పీహెచ్‌డీ స్థాయి చదువుల కోసం 21 పథకాల కింద 4000కు పైగా ఉపకార వేతనాలను ఐసీసీఆర్ మంజూరు చేస్తుంది.

రాతప్రతులు, ప్రాచీన పత్రాలు, అరుదైన పుస్తకాలు, ఆడియో-విజువల్ మెటీరియల్, చారిత్రక విలువ కలిగిన రికార్డులు సహా.. అంతర్జాతీయ ప్రాధాన్యమున్న లిఖిత ప్రతుల వారసత్వాన్ని సంరక్షించడం, ప్రోత్సహించడం 'యునెస్కో మెమరీ ఆఫ్ ది వరల్డ్ ప్రోగ్రామ్' లక్ష్యం. ఈ వారసత్వాన్ని కాపాడడంలో అంతర్జాతీయ సహకారాన్ని, ఉమ్మడి కృషిని కూడా ఇది ప్రోత్సహిస్తుంది. మన భగవద్గీత, నాట్యశాస్త్రం వంటి గ్రంథాలు ఇటీవలే ఈ జాబితాలో చేరడం దీనికి నిదర్శనం.

పరస్పర అవగాహనను ప్రోత్సహించడానికి, ఇతర దేశాలతో ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడానికి, అంతర్జాతీయ సాంస్కృతిక భాగస్వామ్యాన్ని మరింత విస్తరించడానికి సాంస్కృతిక మంత్రిత్వ శాఖ, ఐసీసీఆర్ చేపట్టిన కార్యక్రమాలు దోహదపడతాయి.

లోక్‌సభలో ఇచ్చిన ఓ లిఖిత పూర్వక సమాధానంలో కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి శ్రీ గజేంద్ర సింగ్ షెకావత్ ఈ సమాచారాన్ని అందించారు.

# జన్ ధన్ దర్శక్ యాప్ ద్వారా బ్యాంకింగ్ మౌలిక సదుపాయాల జీఐఎస్ ఆధారిత నిరంతర పర్యవేక్షణ

న్యూఢిల్లీ, మార్చి 31: దేశంలోని ప్రతి నివాస గ్రామానికి అయిదు కిలోమీటర్ల పరిధిలోనే బ్యాంకింగ్ సేవలను (బ్యాంకు శాఖ, వ్యాపార ప్రతినిధి, భారతీయ తపాలా చెల్లింపుల బ్యాంకు) అందుబాటులోకి తీసుకురావడమే కేంద్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. బ్యాంకింగ్ మౌలిక సదుపాయాల లభ్యతను 'జన్ ధన్ దర్శక్' అనే భౌగోళిక సమాచార వ్యవస్థ ఆధారిత మొబైల్ అప్లికేషన్ ద్వారా ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షిస్తోంది.

బ్యాంకులు జేడీడీ యాప్‌లో పొందుపరిచిన వివరాల ఆధారంగా 6 మార్చి 2026 నాటికి దేశంలోని 99.92 శాతం గ్రామాలు..దాద్రా, నగర్ హవేలీ కేంద్రపాలిత ప్రాంతంలోని 100 శాతం గ్రామాలు కేవలం 5 కిలోమీటర్ల పరిధిలోనే బ్యాంకింగ్ సేవా కేంద్రాల (బ్యాంకు శాఖ, బీసీ, ఐపీపీబీ) సౌకర్యాన్ని కలిగి ఉన్నాయి. బ్యాంకింగ్ మౌలిక సదుపాయాల విస్తరణలో అనుసంధానం, ఇతర మౌలిక సదుపాయాల కొరతతో పాటు, సరైన భవనాలు అందుబాటులో లేకపోవడం ప్రధాన సమస్యలుగా ఉన్నాయి.

ప్రస్తుతం ఆర్‌బీఐ మార్గదర్శకాల మేరకు.. బ్యాంకింగ్ సేవలు అందుబాటులో లేని ప్రాంతాల్లో కొత్త కేంద్రాలను ఏర్పాటు చేయడం ఒక నిరంతర ప్రక్రియ. దీనిని సంబంధిత రాష్ట్ర ప్రభుత్వం, సభ్య బ్యాంకులు ఇతర భాగస్వాములతో సంప్రదించి రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ, కేంద్రపాలిత ప్రాంత స్థాయి బ్యాంకర్ల కమిటీ పర్యవేక్షిస్తుంది. ఇతర అంశాలతోపాటు ఆర్‌బీఐ ఆదేశాలు, తమ వ్యాపార ప్రణాళికలు, వాణిజ్య సాధ్యాసాధ్యాలను దృష్టిలో ఉంచుకుని కొత్త బ్యాంకు కేంద్రాల ఏర్పాటు ప్రతిపాదనలను పరిశీలిస్తాయి. ఒక ప్రాంతంలో బ్యాంకు సేవా కేంద్రాన్ని ప్రారంభించడానికి ఉన్న అనుకూలతను అంచనా వేయడానికి బ్యాంకులు అవసరమైన సర్వేలను కూడా నిర్వహిస్తాయి.

ఈ సమాచారాన్ని ఆర్థిక మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి శ్రీ పంకజ్ చౌదరి నేడు లోక్‌సభలో వెల్లడించారు.

# 'పెండింగ్ బకాయిలు విడుదల చేయకుంటే ఎస్ఎస్‌సీ స్పాట్ బహిష్కరణ' - పీఆర్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి భిక్షం గౌడ్

నల్గొండ, మార్చి 31: రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీ మేరకు తక్షణమే పీఆర్సీ, డీఏలను తక్షణమే విడుదల చేయాలని, అదేవిధంగా కులగణన రెమ్యూనరేషన్ ఇవ్వలేదని, కంటి తూడుపుగా గత సంవత్సర ఎస్ఎస్‌సీ స్పాట్ వాల్యూయేషన్ డబ్బులు విడుదల చేస్తున్నారని, అలా కాకుండా పూర్తి స్థాయిలో అందజేయాలని లేని పక్షంలో పదో తరగతి స్పాట్ బహిష్కరిస్తామని పీఆర్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి భిక్షంగౌడ్ అన్నారు. నల్లగొండతో పాటు పలు ప్రాంతాలోని పాఠశాలలో ఉపాధ్యాయుల ఉద్యోగ విరమణ సన్మానోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మంగళవారం రాత్రి వరకు పీఆర్సీ, డీఏ, ఉపాధ్యాయులకు, పెన్షనర్స్‌కు రావాల్సిన బకాయిలను ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

లేని పక్షంలో ఏప్రిల్ 1 నుండి ప్రారంభమయ్యే పదో తరగతి స్పాట్ వాల్యూయేషన్ బహిష్కరణ చేస్తామని హెచ్చరించారు. కుల గణన చేసిన సర్వే రెమ్యూనరేషన్స్ నహితం ఇంతవరకు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నేటికి అమలు చేయకపోవడంతో తీవ్ర మనోవేదనలో ఉన్నారన్నారు. ఆయా కార్యక్రమాల్లో పీఆర్టీయూ జిల్లా మాజీ అధ్యక్షుడు డివిఎస్ ఫణికుమార్, నల్లగొండ ఎంఈఓ కత్తుల అరుందతి, పీఆర్టీయూ నల్లగొండ మండల అధ్యక్ష, కార్యదర్శులు బత్తుల భాస్కర్ గౌడ్, బొడ్డు నాగయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# సీఎస్ఐఆర్ స్వదేశీ బయో-బిటుమెన్ సాంకేతికత బదిలీ.. వ్యవసాయ వ్యర్థాలతో సుస్థిర రహదారుల నిర్మాణం

న్యూఢిల్లీ, మార్చి 31:సుస్థిర, పునర్వినియోగ మౌలిక సదుపాయాల అభివృద్ధిలో భాగంగా కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ (సీఎస్ఐఆర్) ఇవాళ న్యూఢిల్లీలో కీలక సాంకేతికత బదిలీ కార్యక్రమాన్ని నిర్వహించింది. "లిగ్నోసెల్యూలోసిన్ బయోమాస్ నుంచి బయో-బిటుమెన్ - వ్యవసాయ వ్యర్థాలతో రహదారుల నిర్మాణం" వినూత్న సాంకేతికతను పరిశ్రమల స్థాయిలో విస్తృతంగా అందుబాటులోకి తీసుకురావటమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం.

ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్, కేంద్ర శాస్త్ర, సాంకేతికత, భూవిజ్ఞాన శాస్త్ర శాఖ సహాయ మంత్రి (స్వతంత్ర) డాక్టర్ జితేంద్ర సింగ్, సీఎస్ఐఆర్ డైరెక్టర్ జనరల్, డీఎస్ఐఆర్ కార్యదర్శి డాక్టర్ ఎన్. కలైసెల్వి హాజరయ్యారు. వీరితో పాటు వివిధ మంత్రిత్వ శాఖల ఉన్నతాధికారులు, సీఎస్ఐఆర్ సంస్థల ప్రతినిధులు, పరిశ్రమల భాగస్వాములు, విధానకర్తలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్ మాట్లాడుతూ.. బయో-బిటుమెన్ సాంకేతికత అభివృద్ధి "చరిత్రాత్మక, పరివర్తనాత్మక ముందడుగు" అని అభివర్ణించారు. మౌలిక సదుపాయాల కల్పన, నూతన ఆవిష్కరణలతో వ్యవసాయ రంగాన్ని ఇది అనుసంధానిస్తుందని తెలిపారు. భారతదేశ వాతావరణ నిబద్ధత, కర్బన ఉద్గారాల తగ్గింపు లక్ష్యాలు, ఆత్మనిర్భర్ భారత్, నేషనల్ బయో-ఎనర్జీ మిషన్, పునర్వినియోగ ఆర్థిక విధానం వంటి ప్రతిష్ఠాత్మక పథకాలతో బయో-బిటుమెన్ వాడకం బలంగా అనుసంధానమై ఉందని శ్రీ శివరాజ్ సింగ్ పేర్కొన్నారు. మౌలిక సదుపాయాల వంటి విలువైన రంగాల్లో వ్యవసాయ వ్యర్థాలను ఉపయోగించటం వల్ల రైతులకు అదనపు ఆదాయ మార్గాలు లభిస్తాయని, వ్యవసాయ వ్యర్థాల దహనం, పర్యావరణ కాలుష్యం తగ్గుతాయని తెలిపారు.

ఈ కార్యక్రమం స్వయం సమృద్ధ, స్వచ్ఛ ఇంధన పరివర్తన, 'వ్యర్థాల నుంచి సంపద' సూత్రం పట్ల భారత్‌కున్న నిబద్ధతను ప్రతిబింబిస్తుందని డాక్టర్ జితేంద్ర సింగ్ స్పష్టం చేశారు. వ్యవసాయం, శాస్త్ర, సాంకేతికత, మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి పలు రంగాల సమర్థవంతమైన కలయికకు ఈ సాంకేతికత నిదర్శనమని, దీనికి ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యాల బలమైన మద్దతుందని చెప్పారు. బయో-బిటుమెన్ సాంకేతికత మన్నికలోనూ, సాధారణ బిటుమెన్‌తో కలిసిపోయే గుణంలోనూ అద్భుతమైన పనితీరును కనబరచినట్లు తెలిపారు. ఇది కర్బన ఉద్గారాలను తగ్గించటమే కాక, జాతీయ రహదారుల నిర్మాణంలో భారీ స్థాయిలో వినియోగానికి అనువైనదని వెల్లడించారు.

పెట్రో ఆధారిత పదార్థాల నుంచి జీవ ఆధారిత పదార్థాల వైపు సమూల మార్పును ఈ పరిణామం సూచిస్తుందని డాక్టర్ ఎన్. కలైసెల్వి పేర్కొన్నారు. దేశాభివృద్ధికి ఎప్పటికప్పుడు నూతన సాంకేతికతలను అందుబాటులోకి తెచ్చేందుకు సీఎస్ఐఆర్ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ, రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ (ఎంఓఆర్‌టీహెచ్) ఉన్నతాధికారులు, సీఎస్ఐఆర్ యాజమాన్యం, శాస్త్రవేత్తలు, పరిశ్రమల భాగస్వాములు, రైతులు, విధాన రూపకర్తలు పాల్గొన్నారు. ప్రయోగశాల స్థాయి ఆవిష్కరణలను భారత రహదారి రంగానికి అవసరమైన క్షేత్రస్థాయి పరిష్కారాలుగా మార్చటంలో ఈ సదస్సు కీలకంగా నిలిచింది.

సీఎస్ఐఆర్-సెంట్రల్ రోడ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ (సీఎస్ఐఆర్-సీఆర్ఆర్ఐ), సీఎస్ఐఆర్-ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం (సీఎస్ఐఆర్-ఐఐపీ) సంయుక్తంగా అభివృద్ధి చేసిన ఈ సాంకేతికత పరిజ్ఞాన బదిలీ.. బయో బిటుమెన్ తయారీకి సంబంధించింది.

ఏళ్ల తరబడి పరిశోధనలు చేసి అభివృద్ధి చేసిన ఈ బయో-బిటుమెన్ సాంకేతికత.. వ్యవసాయ వ్యర్థాలను, పంట అవశేషాలను ముడి పదార్థాలుగా వినియోగిస్తుంది. ఉష్ణరసాయన మార్పిడి ప్రక్రియ ద్వారా వీటిని మార్చటం వల్ల పెట్రోలియం ఆధారిత తారుకు బదులుగా పర్యావరణహిత, పునరుత్పాదక ఇంధన వనరు లభిస్తుంది. ఈ సాంకేతికత సంప్రదాయ తారుకు సమానమైన పనితీరు కనబరచటమే కాక.. పర్యావరణ, ఆర్థిక ప్రయోజనాలను చేకూరుస్తోంది. రహదారి నిర్మాణంలో.. రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ (ఎంఓఆర్‌టీహెచ్) వినియోగించేందుకు దీన్ని అభివృద్ధి చేశారు.

వ్యవసాయ వ్యర్థాల నుంచి బయో-బిటుమెన్ ఉత్పత్తిని ఈ ఆవిష్కరణ సాధ్యం చేస్తుంది. సంప్రదాయ బిటుమెన్‌కు ప్రత్యామ్నాయంగా పర్యావరణహిత, కర్బన ఉద్గార రహిత పునరుత్పాదక ఇంధనంగా ఇది పనిచేస్తుంది. వ్యవసాయ వ్యర్థాల వల్ల కలిగే కాలుష్యం, బిటుమెన్ దిగుమతులపై ఆధారపడటం పెరగటం వంటి రెండు జాతీయ సవాళ్లను ఇది పరిష్కరిస్తుంది.

# 'మహిళల స్వావలంభనకు బలమైన అడుగు ఉచిత బస్సు పథకం'

## -నల్లగొండ కలెక్టర్ బి.చంద్రశేఖర్

నల్గొండ, మార్చి 31:ఉచిత బస్సు పథకం మహిళల ఆర్థిక, సామాజిక భద్రతకు, స్వావలంబనకు భరోసా, బలమైన అడుగు అని నల్లగొండ జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం నల్లగొండ ఆర్టీసీ బస్టాండ్ లో మహాలక్ష్మి పథకంలో భాగంగా ఉచిత బస్సులో రూ.10 వేల కోట్ల ఆదా చేసిన సందర్భంగా ప్రయాణించిన మహిళలకు నిర్వహించిన సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జిల్లాలో మహిళలకు అమలు చేస్తున్న ఉచిత బస్సు పథకం వల్ల




భారీ స్థాయిలో ఆర్థిక ఆదా జరిగిందని తెలిపారు. 2023 డిసెంబర్‌లో ప్రారంభమైన ఈ పథకం ద్వారా 290 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం చేశారని, మహిళలు, విద్యార్థులు కలిసి సుమారు రూ.10 వేల కోట్ల మేర ఆదా చేసుకున్నట్లు చెప్పారు. జిల్లా స్థాయిలోనే సుమారు రూ.340 కోట్ల వరకు ఆదా జరగడం విశేషమన్నారు. ఈ పథకం వల్ల మహిళలు తమ రోజువారీ ప్రయాణ ఖర్చులను ఆదా చేసుకుని ఆ డబ్బును కుటుంబ అవసరాలు, విద్య, ఆరోగ్యంపై వినియోగిస్తున్నారని కలెక్టర్ వివరించారు. ఉచిత బస్సు సదుపాయం మహిళల ఆర్థిక భద్రతకు పునాది వేస్తోందని చెప్పారు. అలాగే త్వరలో అమలు కానున్న ఇందిరమ్మ బీమా పథకాన్ని కూడా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

నల్లగొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలు నెలకు సగటున రూ.5 వేల వరకు ఆదా చేసుకుంటున్నారని తెలిపారు. ఆర్టీసీ సదుపాయాల మెరుగుదల కోసం అవసరమైన ప్లాట్‌ఫామ్‌లు మంత్రి సహకారంతో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం మహాలక్ష్మి ఉచిత బస్సులో ప్రతిరోజు ప్రయాణించే నలుగురు మహిళలను కలెక్టర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ రీజనల్ మేనేజర్ జాన్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి, జిల్లా మహిళా సంక్షేమ అధికారి కృష్ణవేణి, సిడిపిఓ హరిత, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేశ్, డిపో మేనేజర్ రమణ హుస్సేన్, మున్సిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేటర్లు, ప్రయాణికులు పాల్గొన్నారు.

# భారత ఇంధన భద్రత దిశగా కీలక ముందడుగు: కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి

న్యూఢిల్లీ, మార్చి 31:ప్రపంచం అనిశ్చితిని ఎదుర్కొంటున్న ప్రస్తుత తరుణంలో గ్రీన్ అమోనియా కొనుగోలు, సరఫరా ఒప్పందాలు భారత ఇంధన భద్రత బలోపేతం దిశగా కీలక ముందడుగని కేంద్ర నూతన, పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి ఈ రోజు పేర్కొన్నారు. అటల్ అక్షయ ఊర్జా భవన్‌లో కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, రసాయనాలు, ఎరువుల శాఖ మంత్రి శ్రీ జె.పి. నడ్డా సమక్షంలో, 'జాతీయ హరిత హైడ్రోజన్ మిషన్' కింద ఎరువుల రంగానికి సంబంధించిన గ్రీన్ అమోనియా ఒప్పందాలపై సంతకాలు చేసిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు.

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో ఆర్థిక వృద్ధి, వాతావరణ పరిరక్షణ చర్యలు రెండూ ఏకకాలంలో భారీ స్థాయిలోనూ, వేగంగానూ ముందుకు సాగగలవని భారత్ నిరూపించిందని కేంద్ర మంత్రి శ్రీ జోషి ఉద్ఘాటించారు. భారత్ ఇప్పుడు ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న పునరుత్పాదక ఇంధన మార్కెట్లలో ఒకటిగా నిలిచిందని, 2030 నాటికి 500 గిగావాట్ల శిలాజేతర ఇంధన సామర్థ్యాన్ని సాధించే దిశగా ముందుకు సాగుతోందని ఆయన పేర్కొన్నారు.

పరిశ్రమ, ఎస్ఈసీఐ, ఎరువుల కంపెనీల మధ్య 10 సంవత్సరాల కాలపరిమితితో ఒప్పందాలు జరగడం, ఈ ప్రాజెక్టులను కార్యాచరణలోకి తీసుకురావడంలో ఒక కీలక విజయమని అని కేంద్ర మంత్రి అన్నారు. ఈ దీర్ఘకాలిక ఒప్పందాలు డిమాండ్‌పై స్థిరత్వాన్ని కల్పిస్తాయి. నిధుల కేటాయింపును, పనుల కొనసాగింపును సాధ్యం చేస్తాయి. గ్రీన్ అమోనియా ఉత్పత్తిలో భారీ స్థాయి పెట్టుబడులకు మద్దతునిస్తాయి.

ఇంధన భద్రత జాతీయ భద్రతతో సన్నిహితంగా ముడిపడి ఉందని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. కీలక రంగాల్లో దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించాల్సిన ప్రాముఖ్యతనూ ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. దిగుమతి చేసుకునే గ్రే అమోనియా స్థానంలో గ్రీన్ అమోనియాను వాడటం వల్ల దేశీయ సామర్థ్యం బలపడుతుందని, పటిష్టమైన సరఫరా గొలుసులు ఏర్పడతాయని ఆయన తెలిపారు. యూరియా-యేతర ఎరువుల యూనిట్లలో దిగుమతి చేసుకునే గ్రే అమోనియా స్థానంలో దీనిని వాడటం ద్వారా, 10 సంవత్సరాల కాలంలో సుమారు 2.5 బిలియన్ డాలర్ల విదేశీ మారక ద్రవ్యం ఈ కార్యక్రమంతో ఆదా అవుతుందని అంచనా.

భారత ఇంధన పరివర్తనలో తదుపరి దశ... ఎరువులు, శుద్ధి కర్మాగారాలు, ఉక్కు, రవాణా వంటి రంగాల్లో ఉద్గారాలను తగ్గించడంపై దృష్టి సారిస్తుందని... ఈ రంగాల్లో గ్రీన్ హైడ్రోజన్, దాని ఉత్పన్నాలు కీలక పాత్ర పోషిస్తాయని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. గ్రీన్ అమోనియా కేవలం ఒక స్వచ్ఛమైన ముడిపదార్థంగా మాత్రమే కాకుండా... ఒక నూతన పారిశ్రామిక వ్యవస్థను నిర్మించడానికి, ఉద్యోగాలను సృష్టించడానికి, పెట్టుబడులను ఆకర్షించడానికీ సహాయపడుతుందని ఆయన వ్యాఖ్యానించారు.

# ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు

న్యూఢిల్లీ, మార్చి 31:గతంలోని ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలు 2016 స్థానంలో కొత్తగా 'ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు 2026' చట్టాన్ని 27 జనవరి 2026న అధికారిక గెజిట్ ద్వారా కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ ప్రకటించింది. ఈ కొత్త నిబంధనలు ఏప్రిల్ 1, 2026 నుంచి అమల్లోకి రానున్నాయి. ఈ సవరించిన నిబంధనలు సర్క్యులర్ ఎకానమీ, విస్తరించిన ఉత్పత్తిదారుల బాధ్యత సూత్రాలను సమన్వయం చేస్తూ, వ్యర్థాల విభజన, సమర్థవంతమైన నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారిస్తాయి. 2026 ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనల ప్రకారం.. వ్యర్థాలను ఉత్పత్తి చేసే చోటే వాటిని తడి వ్యర్థాలు, పొడి వ్యర్థాలు, పారిశుద్ధ్య వ్యర్థాలు, ప్రత్యేక శ్రద్ధ అవసరమయ్యే వ్యర్థాలుగా నాలుగు రకాలుగా విభజించడం తప్పనిసరి. పెద్ద మొత్తంలో వ్యర్థాలను ఉత్పత్తి చేసే వారిని స్పష్టంగా నిర్వచించడమే కాకుండా.. విస్తరించిన భారీ వ్యర్థాల ఉత్పత్తిదారు బాధ్యతను నెరవేర్చాలని ఈ నిబంధనలు నిర్దేశించాయి. దీనివల్ల వ్యర్థాల సేకరణ, రవాణా, శుద్ధి పర్యావరణ హితంగా జరుగుతుంది. ఘన వ్యర్థాల సేకరణ, రవాణా, శుద్ధి, పారవేసే ప్రక్రియలతో సహా ప్రతి దశను పర్యవేక్షించడానికి కేంద్రీకృత ఆన్‌లైన్ వేదికను ఏర్పాటు చేశారు.

ఈ నిబంధనలు పట్టణ, గ్రామీణ స్థానిక సంస్థలు, రాష్ట్ర, కేంద్రపాలిత ప్రాంతాల ప్రభుత్వాలు, భారత ప్రభుత్వంలోని సంబంధిత మంత్రిత్వ శాఖలకు నిర్దిష్ట పాత్రలు, బాధ్యతలను అందిస్తాయి. సిమెంట్ ప్లాంట్లు, వ్యర్థాల నుంచి శక్తిని ఉత్పత్తి చేసే కేంద్రాలతో సహా పారిశ్రామిక కేంద్రాల్లో వ్యర్థాల నుంచి తయారైన ఇంధనాన్ని (ఆర్‌డీఎఫ్) వినియోగించడం ద్వాదా ఇంధన ప్రత్యామ్నాయ రేటును ప్రస్తుతం ఉన్న 5 శాతం నుంచి రాబోయే ఆరేళ్లలో 15 శాతానికికి పెంచాలని ఈ నిబంధనలు వివరిస్తున్నాయి. ఘన వ్యర్థాల శుద్ధి, పారవేసే కేంద్రాల కోసం భూమి కేటాయింపును వేగవంతం చేయడానికి, అభివృద్ధి కోసం శ్రేణీకృత ప్రమాణాలను ఈ నిబంధనలలో పొందుపరిచారు. ఘన వ్యర్థాల శుద్ధి, పారవేసే కేంద్రాలు తమ నివేదికలను ఆన్‌లైన్‌లో సమర్పించడం తప్పనిసరి చేశారు. ఈ నిబంధనల ప్రకారం వ్యర్థాల శుద్ధి కేంద్రాలు ఇకపై ఆడిటింగ్‌కు కూడా లోబడి ఉంటాయి.

పాతకాలం నాటి వ్యర్థాల పునరుద్ధరణ కోసం కాలపరిమితితో కూడిన కార్యాచరణ ప్రణాళికను రూపొందించి, అమలు చేయాలని, ఘన వ్యర్థాలను భూమిలో పూడ్చడంపై ఆంక్షలను మరింత పటిష్టం చేయాలని కూడా ఈ నిబంధనలు స్పష్టం చేస్తున్నాయి. కొండ ప్రాంతాలు, ద్వీపాలలో ఘన వ్యర్థాల నిర్వహణ కోసం ప్రత్యేక నిబంధనలను కూడా ఇందులో చేర్చారు. 'కాలుష్య కారకుడే చెల్లించాలి' అనే సూత్రం ఆధారంగా పర్యావరణ నష్టపరిహారం విధించేందుకు వీలుగా నిబంధనలను పొందుపరిచారు.

# ఢిల్లీలో 'జనగణన- 2027' పై విలేఖరుల సమావేశంలో మాట్లాడిన భారత రిజిస్ట్రార్ జనరల్, జనగణన కమిషనర్

న్యూఢిల్లీ, మార్చి 31:2027 జనగణనపై న్యూఢిల్లీలో ఈ రోజు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భారత రిజిస్ట్రార్ జనరల్, జనగణన కమిషనర్ శ్రీ మృత్యుంజయ్ కుమార్ నారాయణ్ ప్రసంగించారు. ప్రపంచంలోనే అతి పెద్దదైన ఈ జనగణనను రెండు దశల్లో నిర్వహించనున్నారు. ఇందులో మొదటి దశ 2026 ఏప్రిల్ 1 నుంచి మొదలవనుంది. జనాభా లెక్కలను మొదటిసారిగా డిజిటల్ పద్ధతిలో నిర్వహించబోతున్నారు. అలాగే మొదటిసారి 'స్వీయ గణన' చేసుకునే అవకాశాన్నీ కల్పిస్తున్నారు. అండమాన్ - నికోబార్ దీవులు, ఎన్ఎండీసీ, ఢిల్లీ కంటోన్మెంట్ బోర్డు, గోవా, కర్ణాటక, లక్షద్వీప్, మిజోరాం, ఒడిశా, సిక్కింలలో 2026 ఏప్రిల్ 1 నుంచి 15 వరకు స్వీయ గణన ప్రక్రియనూ, ఆపై ఏప్రిల్ 16 నుంచి మే 15 వరకు గృహాల జాబితా, గృహ గణనలనూ నిర్వహించనున్నారు.

జనగణన చట్టం-1948, జనగణన నియమాలు-1990 నిబంధనల ప్రకారం దేశంలో జనాభా లెక్కలను నిర్వహిస్తారు. కాలానుగుణంగా ఆ నిబంధనలకు సవరణలు చేశారు. భారత్‌లో చివరిసారిగా 2011 లో జనగణన నిర్వహించారు. 2027 జనగణన వరుస క్రమంలో 16వది కాగా, స్వాతంత్ర్యానంతరం ఇవి 8వ జనాభా లెక్కలు.

2027 జనగణన నిర్వహించబోతున్నట్టు 2025 జూన్ 16న భారత గెజిట్‌లో ప్రభుత్వం ప్రకటించింది. 2027 మార్చి ఒకటో తేదీ 00:00 గంటలను దీనికి ప్రామాణిక తేదీగా నిర్ణయించింది (లడాఖ్ కేంద్రపాలిత ప్రాంతంతో పాటు.. జమ్మూ కాశ్మీర్, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లోని మంచుతో నిండిన, సాధారణ సమయంతో అనుసంధానం లేని ప్రాంతాలకు మాత్రం ప్రామాణిక తేదీని 2026 అక్టోబర్ ఒకటో తేదీ 00:00 గంటలుగా ఖరారు చేసింది).

2027 జనాభా లెక్కలను రెండు దశల్లో నిర్వహిస్తారు. మొదటి దశను 'గృహాల జాబితా, గృహ గణన'గా పిలుస్తారు. సాధారణంగా దీన్ని హెచ్ఎల్‌వో అంటారు. దీనిని 2026 ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు ఆరు నెలల కాలంలో.. ఆయా రాష్ట్రాలు లేదా కేంద్రపాలిత ప్రాంతాల ప్రభుత్వాల సౌలభ్యం మేరకు నిర్ణీత 30 రోజుల వ్యవధిలో పూర్తి చేస్తారు. ఇంటింటికీ వెళ్లి చేసే గృహ జాబితా ప్రక్రియకు గల 30 రోజుల వ్యవధికి.. సరిగ్గా 15 రోజుల ముందు స్వీయ గణన వెసులుబాటు కూడా ఉంటుంది. ఈ దశలో ఇళ్ల పరిస్థితి, కుటుంబానికి అందుబాటులో ఉన్న సౌకర్యాలు, వారి ఆస్తుల గురించి సమాచారాన్ని సేకరిస్తారు. ఈ మొదటి దశకు సంబంధించిన ప్రశ్నల వివరాలను 2026 జనవరిలో ప్రభుత్వం ప్రకటించింది.

రెండో దశ - 'జనాభా గణన'ను 2027 ఫిబ్రవరిలో నిర్వహిస్తారు (లడాఖ్ కేంద్రపాలిత ప్రాంతంతోపాటు జమ్మూ కాశ్మీర్, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లోని మంచుతో నిండిన, సాధారణ సమయంతో అనుసంధానం లేని ప్రాంతాల్లో మాత్రం రెండో దశను 2026 సెప్టెంబరులోనే నిర్వహిస్తారు). సీసీపీఏ నిర్ణయం ప్రకారం.. ఈ రెండో దశలోనే కుల గణన కూడా చేపట్టనున్నారు. ఈ దశలో ప్రతి వ్యక్తి నుంచి జనాభా వివరాలు, సామాజిక-ఆర్థిక స్థితిగతులు, విద్య, వలసలు, సంతానోత్పత్తి వంటి అంశాలపై సమాచారాన్ని సేకరిస్తారు. ఈ జనగణన కచ్చితమైన తేదీలు, ఈ దశలో అడిగే ప్రశ్నల వివరాలను ప్రభుత్వం త్వరలో ప్రకటిస్తుంది.

అండమాన్ - నికోబార్ దీవులు, ఢిల్లీ (న్యూఢిల్లీ మునిసిపల్ కౌన్సిల్, ఢిల్లీ కంటోన్మెంట్ బోర్డు), గోవా, కర్ణాటక, లక్షద్వీప్, మిజోరాం, ఒడిశా, సిక్కిం రాష్ట్రాల్లో 2026 ఏప్రిల్ 16 నుంచి మే 15 వరకు గృహాల జాబితా, గృహ గణన నిర్వహిస్తారు. దీనికి ముందు ఏప్రిల్ 1 నుంచి 15 వరకు.. 15 రోజుల పాటు స్వీయ గణనకు అవకాశం ఉంటుంది. అలాగే మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్, చండీగఢ్, ఛత్తీస్‌గఢ్, హర్యానా రాష్ట్రాల్లో మే 1 నుంచి 30 వరకు గృహజాబితా గణన ప్రక్రియ కొనసాగుతుంది. ఈ రాష్ట్రాల్లో ఏప్రిల్ 16 నుంచి ఏప్రిల్ 30 వరకు స్వీయ గణనకు అవకాశం ఉంటుంది. మొదటి దశకు సంబంధించి రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల వారీగా పూర్తి వివరాలు, స్వీయ గణన వివరాలు అనుబంధంలో ఉన్నాయి.

కేంద్ర ప్రభుత్వం జనగణన-2027 కోసం రూ. 11,718 .24 కోట్లను అందించేందుకు నిర్ణయించింది. ఈ నిధులతో జనగణన విధుల్లో పాల్గొనే సిబ్బందికి గౌరవ వేతనం, శిక్షణతోపాటు, ఐటీ మౌలిక సదుపాయాలు, రవాణా, ఇతర నిర్వహణ ఖర్చుల కోసం ఏర్పాట్లు చేస్తారు.

2027 జనాభా లెక్కలను డిజిటల్ పద్ధతిలో నిర్వహిస్తారు. గణకులు స్మార్ట్‌ఫోన్‌ను ఉపయోగించి, మొబైల్ యాప్ ద్వారా నేరుగా డేటాను సేకరించి సమర్పిస్తారు. దీనితోపాటు రెండు దశల్లోనూ స్వీయ గణన కోసం ఆన్‌లైన్ సదుపాయం ఉంటుంది. హిందీ, ఇంగ్లీష్ సహా 16 భాషల్లో మొబైల్ యాప్‌తోపాటు స్వీయ గణన పోర్టల్ అందుబాటులో ఉంటాయి. జనగణన సంబంధిత క్షేత్రస్థాయి కార్యకలాపాల నిర్వహణ, పర్యవేక్షణ కోసం ఒక ప్రత్యేక పోర్టల్‌ను రూపొందించారు. దీని ద్వారా గణకులు, పర్యవేక్షకులకు నియామక పత్రాలు, గుర్తింపు కార్డుల జారీ, వారికి పనుల కేటాయింపు వంటివి జరుగుతాయి. అలాగే జనగణన సిబ్బందికి శిక్షణ నిర్వహణ, హెచ్ఎల్బీ తయారీ, పనుల పురోగతిని డ్యాష్‌బోర్డ్ ద్వారా ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం, కొన్ని రకాల జనగణన రికార్డులు/సంగ్రహ వివరాలను స్వయంచాలకంగా రూపొందించడం వంటివి ఈ పోర్టల్ ద్వారా వీలవుతాయి. వెబ్ మ్యాపింగ్ అప్లికేషన్‌ను ఉపయోగించి గృహ జాబితా బ్లాకులను (హెచ్ఎల్బీ) రూపొందిస్తారు. డేటా భద్రత కోసం అవసరమైన అన్ని చర్యలనూ ప్రభుత్వం తీసుకుంది.

స్వీయ గణన కోసం.. పౌరులు మొబైల్ నంబర్, ఇతర ప్రాథమిక వివరాలను ఉపయోగించి స్వీయగణన (ఎస్ఈ) పోర్టల్‌లో లాగిన్ అవ్వొచ్చు. వారికి అనువైన సమయంలో జనగణన షెడ్యూలును పూర్తి చేయవచ్చు. వివరాలను సమర్పించిన అనంతరం.. ఒక ప్రత్యేక స్వీయ గణన ఐడీ (ఎస్ఈఐడీ) వస్తుంది. క్షేత్రస్థాయి సందర్శన సమయంలో గణకులకు ఈ ఐడీని తెలియజేయాల్సి ఉంటుంది. గణకులు రావడానికి ముందే.. తమకు వీలున్న సమయంలో సమాచారాన్ని నింపే వెసులుబాటును ఈ స్వీయ గణన కల్పిస్తుంది. మరోవైపు గత జనాభా లెక్కల మాదిరిగానే.. గణకులు తమకు కేటాయించిన బ్లాకుల్లో ఇంటింటికీ వెళ్లి గణనను కొనసాగిస్తారు. అయితే స్వీయ గణన అన్నది ఈ దఫా ప్రజలకు అందించిన అదనపు సదుపాయం.(ఎస్ఈ పోర్టల్‌లోకి వెళ్లి మొబైల్ నంబరు ద్వారా లాగిన్ అవ్వాలి మ్యాపులో ప్రదేశాన్ని గుర్తించాలి -కుటుంబ వివరాలను నింపాలి సమాచారాన్ని సమర్పించాలి ఎన్ఈఐడీని పొందుతారు ఎన్ఈఐడీని గణకులకు తెలియజేయాలి - డేటా నిర్ధారణ అవుతుంది, జనగణనలో చేరుతుంది)

జనగణన మొదటి దశ (హెచ్ఎల్‌వో) కోసం 2025 నవంబరులో దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని దాదాపు 5,000 బ్లాకుల్లో ముందస్తు పరీక్ష (ప్రీ టెస్ట్) నిర్వహించారు. మొత్తం జనగణన ప్రక్రియకు సంబంధించి ఇదొక పూర్తి స్థాయి రిహార్సల్ వంటిది. ఇందులో జనగణన క్షేత్రస్థాయి సిబ్బంది, రాష్ట్ర స్థాయి అధికారుల నియామకం, శిక్షణ, ప్రశ్నావళిని పరిశీలించడం, సంబంధిత యాప్‌లు - పోర్టళ్ల పనితీరును సరిచూడడం వంటి పనులన్నీ చేపట్టారు. డేటా సేకరణ నుంచి డేటా ప్రాసెసింగ్ వరకు అన్ని అంశాలను ఇందులో క్షుణ్ణంగా పరిశీలించారు.

2026 జనవరి 1 నుండి 2027 మార్చి 31 వరకు అన్ని పరిపాలన విభాగాల్లో మార్పులు-చేర్పులపై నిషేధం విధించారు. 2026 జనవరి 1 నాటికి ఉన్న గణాంకాల ప్రకారం దేశంలోని 36 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలు, 7,092 ఉప-జిల్లాలు, 5,128 పట్టణాలు, జనసంఖ్య పరంగా పట్టణ లక్షణాలున్న 4,580 ప్రాంతాలు, దాదాపు 6,39,902 గ్రామాల్లో 2027 జనాభా లెక్కలను నిర్వహిస్తారు. జనగణన సిబ్బందికి శిక్షణ ఇచ్చేందుకు విస్తృత ఏర్పాట్లు జరిగాయి. వంద మంది జాతీయ శిక్షకులకు విషయ నిపుణులు శిక్షణ ఇచ్చారు. వారు సుమారు 2,000 మంది మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ ఇచ్చారు. ఆ మాస్టర్ ట్రైనర్లు దేశవ్యాప్తంగా దాదాపు 45,000 మంది క్షేత్ర స్థాయి శిక్షకులకు మెళకువలు నేర్పిస్తున్నారు. చివరిగా ఈ క్షేత్రస్థాయి శిక్షకులు దాదాపు 80 వేల బ్యాచ్‌లలో 31 లక్షల మంది వరకు గణకులు, పర్యవేక్షకులకు శిక్షణ ఇవ్వనున్నారు. క్షేత్ర స్థాయి సేనలైన గణకులు, పర్యవేక్షకులు నాణ్యమైన గణాంకాలను సకాలంలో సేకరించడంలో ఎలాంటి ఇబ్బందులూ పడకుండా ఉండేలా.. అవసరమైన అన్ని శిక్షణ సామగ్రిని ప్రాంతీయ భాషల్లో సిద్ధం చేశారు.

# అగ్రయ్ డెలివరీ - కోల్‌కతాలోని జీఆర్ఎస్ఈ నిర్మించిన నాల్గవ యాంటీ-సబ్‌మెరైన్ వార్‌ఫేర్ షాలో వాటర్ క్రాఫ్ట్

న్యూఢిల్లీ, మార్చి 31:కోల్‌కతాలోని గార్డెన్ రీచ్ షిప్‌బిల్డర్స్ అండ్ ఇంజినీర్స్ (జీఆర్ఎస్ఈ) సంస్థ స్వదేశీ రూపకల్పనతో నిర్మించిన ఎనిమిది ఎఎస్‌డబ్ల్యూ ఎస్‌డబ్ల్యూసీ (యాంటీ-సబ్‌మెరైన్ వార్‌ఫేర్ షాలో వాటర్ క్రాఫ్ట్) నౌకల్లో నాల్గవదైన 'అగ్రయ్' ను 2026 మార్చి 30న కోల్‌కతాలో భారత నౌకాదళానికి అందజేశారు.

ఈ ఎఎస్‌డబ్ల్యూ ఎస్‌డబ్ల్యూసీ నౌకలను ఇండియన్ రిజిస్టర్ ఆఫ్ షిప్పింగ్ (ఐఆర్ఎస్) వర్గీకరణ నిబంధనలకు అనుగుణంగా జీఆర్ఎస్ఈ రూపొందించి నిర్మించింది. ఇది స్వదేశీ రక్షణ నౌకా నిర్మాణంలో సాధించిన విజయాన్ని ప్రతిబింబిస్తుంది.

సుమారు 77 మీటర్ల పొడవు గల ఈ నౌకలు వాటర్‌జెట్‌ల ద్వారా నడిచే అతిపెద్ద భారత నౌకాదళ యుద్ధ నౌకలు. వీటిలో అత్యాధునిక తేలికపాటి టార్పెడోలు, స్వదేశీ రాకెట్ లాంచర్లు, తక్కువ లోతు కలిగిన జలాల్లో పనిచేసే సోనార్ వ్యవస్థలు అమర్చారు. ఇవి సముద్రంలో నీటిమీద, నీటిలో ఉన్న ముప్పులను సమర్థంగా గుర్తించి ఎదుర్కొనే సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. ఈ నౌకను భారత నౌకాదళంలో చేర్చడం ద్వారా యాంటీ-సబ్‌మెరైన్, మైన్ వార్‌ఫేర్ సామర్థ్యాలు, తీర ప్రాంత పర్యవేక్షణ మరింత బలోపేతం అవుతాయి.

ఈ నౌక, 2017లో విరమించిన 1241 పీఈ తరగతికి చెందిన గస్తీ నౌకల్లో నాల్గవదైన పూర్వ ఐఎన్ఎస్ అగ్రయ్‌కు మరో రూపంగా భావించవచ్చు. తద్వారా, విశిష్టమైన పేర్ల వారసత్వాన్ని కొనసాగించే నావికాదళ సంప్రదాయాన్ని ఇది ముందుకు తీసుకువెళుతోంది.

అగ్రయ్ ను భారత నౌకాదళ అమ్ములపొదిలో చేర్చడం, స్వదేశీ నౌకా నిర్మాణంలో మరో కీలక మైలురాయి. దీన్ని ప్రభుత్వ 'ఆత్మనిర్భర్ భారత్' దృష్టికి అనుగుణంగా, 80 శాతానికి పైగా స్వదేశీ భాగస్వామ్యంతో రూపొందించారు. దేశీయ రక్షణ తయారీ వ్యవస్థ పెరుగుతున్న బలానికి, అలాగే దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించే దిశగా జరుగుతున్న నిరంతర కృషికి ఈ నౌక ఒక నిదర్శనంగా నిలుస్తుంది.

# సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములవ్వాలి



నల్గొండ, మార్చి 31: ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సహజమని, విరమణ అనంతరం సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములవ్వాలని ఎస్ టీ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొరవి సుధాకరాచారి పిలుపునిచ్చారు. తొర్రూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు సిహెచ్ ప్రభాకర్ రావు పదవీ విరమణ కార్యక్రమం మంగళవారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఎస్టీయూ సంఘ ప్రతినిధులు, సహచర ఉపాధ్యాయులు, స్థానికులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

హెచ్ ఎం జెల్ల లక్ష్మీనారాయణ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో సుధాకరాచారి మాట్లాడుతూ పదవి విరమణ ఉద్యోగానికి మాత్రమేనని శేష జీవితం కుటుంబంతో గడిపేందుకు, సామాజిక సేవకు అంకితం చేయాలని కోరారు. ప్రభాకర్ రావు అంకితభావం గల ఉపాధ్యాయుడు అని, విధి నిర్వహణలో క్రమశిక్షణగా మెలిగేవాడని తెలిపారు. ఉద్యోగ ధర్మాన్ని మూడు దశాబ్దాలకు పైగా త్రికరణ శుద్ధితో నిర్వహించారని గుర్తు చేశారు. అంకిత భావంతో పనిచేసిన ఉపాధ్యాయులను విద్యార్థులు, ప్రజలు చిరకాలం గుర్తుంచుకుంటారని తెలిపారు.

ఉపాధ్యాయుడు పేద బిడ్డల అభ్యున్నతికి కృషి చేయాలని, ఆ కోవలోనే ప్రభాకర్ రావు అంకితభావంతో పనిచేశాడని కొనియాడారు. ఆయన శేష జీవితం ఆయురారోగ్యాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు గన్నోజు ప్రసాద్, మండల శాఖ బాధ్యులు శ్రీనివాస్ ప్రతినిధులు చంద్రమౌళి, సంపత్, హైమావతి, లక్ష్మణరావు, భాగ్యలక్ష్మి ,రజిత దేవీ, సీనియర్ ఉపాధ్యాయుడు బ్రహ్మారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# మంగళూరు పోర్టులో 9వ నంబరు బెర్తు పునరభివృద్ధికి ప్రభుత్వం ఆమోద ముద్ర

న్యూఢిల్లీ, మార్చి 31:న్యూ మంగళూర్ పోర్ట్ అథారిటీ (ఎన్ఎమ్‌పీఏ) తొమ్మిదో నంబరు బెర్త్ పునరభివృద్ధి కోసం తీసుకువచ్చిన ప్రతిపాదనను ఓడరేవులు, నౌకాయానం, జల మార్గాల శాఖ గౌరవ మంత్రి ఆమోదించారు. ఇది భారత నౌకాశ్రయాల సంబంధిత మౌలిక సదుపాయాలను పెంచడంతో పాటు నౌకా వాణిజ్య సంబంధిత ఆధునిక రవాణా వ్యవస్థను పటిష్ట పరిచే దిశగా తీసుకున్న ఒక ప్రధాన నిర్ణయం. డీబీఎఫ్ఓటీ మోడల్‌లో భాగంగా ద్రవ రూప భారీ ఓడ సరుకు (లిక్విడ్ బల్క్ కార్గో)ను ప్రభుత్వ-ప్రయివేటు భాగస్వామ్య (పీపీపీ) ప్రాతిపదికన నిర్వహించడానికి 9వ నంబరు బెర్తును సరికొత్తగా పునరభివృద్ధిపరచడానికి సంబంధించిన ప్రతిపాదన ఇది.

ఈ ప్రాజెక్టులో భాగంగా ఇదివరకటి మౌలిక సదుపాయాలను తొలగించి, 9వ నంబరు బెర్తును పెద్ద ఎత్తున తిరిగి అభివృద్ధి పరుస్తారు. ఈ పునరభివృద్ధి పనులను పూర్తి చేసిన తరువాత 9వ నంబరు బెర్తు ముడి చమురు, పెట్రోలియమ్ ఉత్పాదనలు (పీఓఎల్), ఎల్‌పీజీ వంటి ద్రవ రూప భారీ ఓడ సరుకు (లిక్విడ్ బల్క్ కార్గో)ను నిర్వహించగలుగుతుంది. ఆధునికీకరణలో భాగంగా, బెర్త్ డ్రాఫ్టును ఇప్పుడున్న 10.5 మీటర్ల స్థాయి నుంచి 14 మీటర్లకు పెంచుతారు. భవిష్యత్తులో 19.8 మీటర్ల వరకూ విస్తరించేందుకు కూడా అవకాశం ఉంటుంది. ఫలితంగా చాలా పెద్ద గ్యాస్ క్యారియర్లు (వెరీ లార్జ్ గ్యాస్ క్యారియర్స్.. వీఎల్‌జీసీస్) సహా 2,00,000 డీడబ్ల్యూటీ (డెడ్ వెయిట్ టన్నేజి) వరకూ ఉండే నౌకలకు కూడా వసతిని కల్పించ గల స్థాయిని ఈ ఓడరేవు అందుకుంటుంది.

కేంద్ర ఓడరేవులు, నౌకాయానం, జల మార్గాల శాఖ మంత్రి శ్రీ సర్బానంద సొనొవాల్ ప్రాజెక్టు ప్రాధాన్యాన్ని వివరిస్తూ, "ఈ మార్పునకు దారి తీసే ప్రాజెక్టు ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి దార్శనిక నాయకత్వానికి అద్దం పడుతోంది. ప్రధానమంత్రి సారథ్యంలో భారత నౌకా వాణిజ్య సంబంధిత మౌలిక సదుపాయాల్ని ఇదివరకెన్నడూ ఎరుగనంత వేగంగా ఆధునికీకరిస్తున్నాం. కాలం చెల్లిన సదుపాయాల స్థానంలో, ప్రపంచ శ్రేణి నౌక వాణిజ్య మౌలిక సదుపాయాల్ని నిర్మించడం, సరకు నిర్వహణ సామర్థ్యాన్ని 10.90 ఎమ్‌టీపీఏ స్థాయికి పెంపొందించడంతో పాటు చాలా పెద్ద గ్యాస్ క్యారియర్లు సహా పెద్ద పెద్ద నౌకల్ని నిర్వహించే ఏర్పాట్లు కల్పిస్తూ మన నౌకాశ్రయాలను భావి ఇంధన, వాణిజ్య అవసరాలను తీర్చే స్థితికి తీసుకుపోతున్నాం. అదే సమయంలో ప్రపంచ నౌకావాణిజ్య రంగంలో నాయకత్వ పాత్రను దక్కించుకొనేటట్లు భారత్ స్థానాన్ని పటిష్ఠపరుస్తున్నాము" అన్నారు.

సుమారు రూ. 438.29 కోట్లు ఖర్చు కావచ్చని అంచనా వేస్తున్న ఈ పునరభివృద్ధి పనులను అనుమతి పొందిన ఒక ప్రయివేటు వాణిజ్య సంస్థ (కన్సెషనేర్) ద్వారా చేపట్టనున్నారు. పాల్గొనడానికి అన్ని వర్గాలకూ అవకాశం ఉండే స్పర్ధాత్మక వేలం పాట ప్రక్రియ (ఒకే ఒక దశ, రెండు స్థాయిల వ్యవస్థ)ను అనుసరించి కన్సెషనేర్‌ను ఎంపిక చేస్తారు. ఒక్కో సంవత్సరంలో 10.90 మిలియన్ టన్నుల నిర్వహణ సామర్థ్యం (ఎమ్‌టీపీఏ) ఈ ప్రాజెక్టుకు ఉంటుంది. నిర్వహణ కార్యకలాపాల్ని మొదలుపెట్టిన తరువాత 5వ సంవత్సరంలో 7.63 ఎమ్‌టీపీఏ స్థాయిలో కనీస పూచీకత్తుతో కూడిన ఓడ సరుకు (మినిమం గ్యారంటీడ్ కార్గో.. ఎమ్‌జీసీ) నిర్వహణ కార్యకలాపాలకు కన్సెషనేర్ కట్టుబడుతుంది. ప్రాజెక్టు నిర్మాణ కాలం 2 సంవత్సరాలు. నిర్మాణ కాలాన్ని కూడా కలిపి, రాయితీల అనుమతి కాలాన్ని 30 సంవత్సరాలుగా ఖాయం చేశారు.

ఈ ప్రాజెక్టుతో ముఖ్యమైన వ్యూహాత్మక, నిర్వహణ సంబంధ ప్రయోజనాలు లభిస్తాయని ఆశిస్తున్నారు. దీనిలో భాగంగా సుమారు 50 సంవత్సరాల పాతవైన నిర్మాణాల స్థానే ఆధునిక నౌకా వాణిజ్య సంబంధిత మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసారు. వీటిని 50 సంవత్సరాల పాటు మనగలిగేటట్లు డిజైన్ చేశారు. దీనితో దీర్ఘకాలిక స్థిరత్వంతో పాటు దృఢత్వం నెలకొంటుంది. ఓడరేవు సామర్థ్యాన్ని పెంచుతున్నందువల్ల, అంతకంతకూ పెరుగుతున్న లిక్విడ్ బల్క్ కార్గో అవసరాలను.. మరీ ముఖ్యంగా ఇంధన వస్తువుల డిమాండును పూర్తి చేసే సత్తాను పోర్టు సమకూర్చుకోనుంది.

పెద్ద నౌకలు, వీఎల్‌జీసీల నిర్వహణకు వీలు కల్పించడం ద్వారా, భారీ స్థాయి కార్యకలాపాలతో సమకూరే ప్రయోజనాలను ఈ ప్రాజెక్టు మెరుగుపరచడమే కాకుండా, ఆధునిక రవాణా వ్యవస్థ తాలూకు ఖర్చులను తగ్గించడంతో పాటు ఓడరేవు పోటీ తత్వాన్నీ పెంచుతుంది. యంత్రీకరణ, అధిక సామర్థ్యం గల మెరైన్ అన్‌లోడింగ్ ఆర్మ్‌న్ (ఎమ్‌యూఎల్ఏఎస్), స్వయంచాలక లంగరు వ్యవస్థల అమరికతో నిర్వహణ సామర్థ్యం గణనీయంగా మెరుగుపడుతుంది.

ఈ ప్రాజెక్టులో ఆధునిక అగ్నిమాపక సంబంధిత మౌలిక సదుపాయాలు, నత్రజని ఉత్పాదన స్కిడ్లు, ఏకీకృత నియంత్రణ వ్యవస్థలు సహా ఉన్నత భద్రత, నియమపాలక వ్యవస్థలను ఏర్పాటు చేస్తారు. వీటి సాయంతో ప్రమాదకర, అపాయకారి ద్రవ రూప ఓడసరుకును సురక్షితంగా నిర్వహించడం సాధ్యపడుతుంది.

ఆర్థిక దృష్టికోణం నుంచి గమనిస్తే, ఈ ప్రాజెక్టు సరకు రాశులతో ముడిపడిన నిర్దిష్ట రాయల్టీ చెల్లింపులకు ఆస్కారం కల్పిస్తుంది. తప్పనిసరైన ఎమ్‌జీసీ వాగ్దానాలతో పోర్ట్ అథారిటీకి స్థిరమైన, నిరంతర ఆదాయ మార్గాలను సమకూరుస్తుంది.

వ్యూహాత్మక దృష్టికోణంలో నుంచి పరిశీలించినప్పుడు.. కర్నాటక, కేరళల లోపలి ప్రాంతాలను దృష్టిలో పెట్టుకొంటే న్యూ మంగళూరు ఓడరేవు స్థితిని ఒక ప్రధాన నౌక వాణిజ్య ప్రవేశ ద్వారంగా ఈ పునరభివృద్ధి పనులు పటిష్ట పరుస్తాయి. దీంతో వాణిజ్యానికి మార్గం సుగమం కాగలదు. అంతేకాదు, పారిశ్రామిక అభివృద్ధికీ మద్దతు లభిస్తుంది. సరఫరా వ్యవస్థలో బలం ఇప్పటితో పోలిస్తే అధికం అవుతుంది.

# నూతన పంటల సాగుతో లాభాలు అర్జించాలి

## -ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ ఏడి గోవర్ధన్



కామారెడ్డి మార్చి 31: రైతులు నూతన పంటలు సాగు చేసుకుని లాభాలు ఆర్జించాలని ప్రొఫెసర్ జయశంకర్ యూనివర్సిటీ రాజేంద్రనగర్ ఏడి గోవర్ధన్ తెలిపారు. కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం మాల్ తుమ్మెద వ్యవసాయ శాస్త్రవేత్తలు పంట మార్పిడి పైన నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. రైతులు కొత్త కొత్త పంటలు సాగు చేస్తూ అదునాతన పద్ధతులు అవలంబించాలని సూచించారు.

వేసిన పంట వేసుకుంటూ పోతే దిగుబడి తగ్గుతుందని పంటలను మార్చుకోవాలని తెలిపారు. పంటలు మార్పిడి చేసినట్లయితే చీడపీడల సమస్య తగ్గుతుందన్నారు. పంట మార్పిడితో అనేక లాభాలు ఉన్నాయన్నారు. పంటల మార్పిడితో నేల ఆరోగ్యం బాగుపడుతుందని వివరించారు. అదే రకంగా అధిక దిగుబడులు పొందవచ్చని సూచించారు. ఆహార భద్రతతో పాటు పోషక భద్రతను కూడా సాధించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు.

కామారెడ్డి వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి మాట్లాడుతూ? కామారెడ్డి జిల్లాలో అన్ని రకాల పంటల సాగుకు భూమి అనుగుణంగా ఉందని తెలిపారు. రైతులు రకరకాల పంటలు సాగు చేసుకుని అధిక దిగుబడులు పొందవచ్చని సూచించారు. ఈ సందర్భంగా రైతులకు, విద్యార్థులకు నూతన పంట పద్ధతులు వివరించారు. ఈ కార్యక్రమంలో మాల్ తుమ్మెద టి ఆర్ వి కె కోఆర్డినేటర్ అనిల్ రెడ్డి, శాస్త్రవేత్త డాక్టర్ జీకే రేవంత్ నాతన్, మండల వ్యవసాయ అధికారి నర్సింలు, ఏఈఓ లు శివ, చైతన్య గౌడ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమం విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం : ఐద్వా



నల్గొండ, మార్చి 31: మహిళా సంఘాలకు స్త్రీ నిధి ద్వారా వడ్డీ లేని రుణాలు వెంటనే అందించాలని ఐద్వా నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షురాలు చెన్నబోయిన నాగమణి, జిల్లా కమిటీ సభ్యురాలు బహురోజు ఇందిరా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం నకిరేకల్ పట్టణంలోని చీమల గడ్డ ప్రాంతంలో ఐద్వా ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తామని హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు వాటిని విస్మరించడం శోచనీయమన్నారు. మహిళలు తమ హక్కుల సాధన కోసం సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు. మహిళా సమస్యల పరిష్కారంలో ఐద్వా ముందుండి పోరాడుతుందని పేర్కొన్నారు.

స్త్రీ నిధి రుణాలు వడ్డీ లేకుండా ఇస్తామని ప్రకటించినప్పటికీ అమలులో అధిక రుసుములు, షరతులు విధిస్తున్నారని విమర్శించారు. ఒక సంఘం సభ్యురాలు వాయిదా చెల్లించకపోయినా ఇతర సంఘాలకు రుణాలు నిలిపివేయడం సరికాదన్నారు. పురుషులతో పాటు మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలని, మహిళల హక్కులు పరిరక్షించాలంటే ఐద్వా సభ్యత్వంలో చేరి సంఘటితంగా పోరాడాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఆ సంఘం ప్రతినిధులు పద్మ, కళ్యాణి, శ్రావణి, మరియమ్మ, కమిని, అనూష, ముత్తమ్మ, ప్రజా సంఘాల నాయకులు వి.కృష్ణ, నర్సింహ, తాజేశ్వర్ పాల్గొన్నారు.

# జిల్లా జడ్జ్ ని కలిసిన దమ్మపేట బార్ అసోసియేషన్

భద్రాద్రి, మార్చి 31:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి వసంత్ పాటిల్ ను దమ్మపేట జూనియర్ సివిల్ జడ్జ కోర్ట్ బార్ అసోసియేషన్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. దమ్మపేట జూనియర్ జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ బార్ అసోసియేషన్ నూతనంగా ఎన్నికైన సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి వసంత్ పాటిల్ కు పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా దమ్మపేట కోర్ట్ కు కావలసిన సిబ్బంది, సమస్యల గురించి ప్రధాన న్యాయమూర్తి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు గొంది మురళీ మోహన్, ఉపాధ్యక్షులు ముప్పిడి శ్యామ్ సుధాకర్, ప్రధాన కార్యదర్శి లక్కినేని నరేంద్రబాబు, కార్యదర్శి తుమ్మ రాంబాబు, కోశాధికారి తామ బాలరాజు, న్యాయవాదులు కాలం సంధ్యారాణి, గోళ్ళ భవానీ కృష్ణ యాదవ్, షేక్ దర్గావలి, నల్లపు ఉదయ్ కుమార్ గద్దల అప్పారావు తదితరులు వున్నారు.

# ఆధునిక శరీర ధర్మశాస్త్ర పితామహుడు విలియం హార్వే

శరీరంలో రక్తప్రసరణ జరిగే పద్ధతి గురించి చాలా కాలం క్రితమే పరిశోధించి, భావి వైద్యులకు అపూర్వ విజ్ఞానాన్ని అందించిన గొప్ప శాస్త్రవేత్త విలియం హార్వే.

మనిషి గుండెకు సంబంధించిన పూర్తి వివరాలను మిగతా జంతువుల గుండెలతో పోల్చి చూసి శాస్త్ర బద్ధంగా అందజేసిన ఘనత విల్లియం హార్వేకు దక్కుతుంది. శరీరం ద్వారా రక్త ప్రసరణను కనుగొన్న మొదటి పరిశోధకుడు. శరీరంలో రక్త ప్రసరణను సరిగ్గా వివరించి, విలియం హార్వే, ధమనులు మరియు సిరలు పూర్తి సర్క్యూట్ ను ఏర్పరుస్తాయని చూపించాడు. సర్క్యూట్ గుండె వద్ద మొదలై గుండెకు తిరిగి వెళుతుందని అపూర్వ పరిశోధనల ఫలితాలను రుజువు పరిచాడు.

మానవ శరీరంపై ఆసక్తి పెంచుకున్న హార్వే అనేక జంతువుల శరీర అంతర్భాగాలను క్షుణ్ణంగా పరిశీలించి గుండెకు, రక్త ప్రసరణ వ్యవస్థ కు సంబంధించి లోతుగా అధ్యయనం చేసిన క్రమంలో గుండె పనితీరు, రక్త ప్రసరణ విధానాలను గమనించాడు. నాడి కొట్టుకోవడం అంటే గుండె కొట్టు కోవడమే అని రుజువు చేశాడు. మనిషి గుండె నిమిషానికి ఎన్ని సార్లు కొట్టు కుంటుందో, ఎంత రక్తాన్ని పంప్ చేస్తుందో చెప్పగలిగాడు. తన పరిశీలనలతో రెండు అమూల్యమైన గ్రంథాలను వెలువరించాడు.

విలియం హార్వే (ఏప్రిల్ 1, 1578 – జూన్ 3, 1657) ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన వైద్యశాస్త్రవేత్త. గుండె పనిచేసే తీరును, శరీరంలో రక్తప్రసరణ జరిగే పద్ధతిని చాలా క్రితమే వివరించి నేటి వైద్యులకు మార్గదర్శకు డయ్యాడు. నేడు హృదయం గురించి అందరికీ తెలుసు. రక్త ప్రసరణ వ్యవస్థ మొత్తం ఎలా నడుస్తుందో చెప్పగలుగు తున్నారు. అదే 16 వ శతాబ్దం వరకు గుండె గురించి దేవునికి తప్ప మానవ మాత్రులకు ఏమీ తెలియదు అని భావించే వారు.

విలియం హార్వే ఇంగ్లండులోని ఫోక్‌స్టోన్‌లో 1578 ఏప్రిల్ 1న సంపన్నుడైన పట్టణ మేయరుకు పదిమంది సంతానంలో ఒకడిగా పుట్టాడు. పదిహేనవ యేట కేంబ్రిడ్జిలోని సైన్స్ కాలేజీలో చేరాడు. పట్టభద్రుడయ్యాడు. ఆపై వైద్య విద్య కోసం ఇటలీలోని పాడువా వైద్య విద్యాలయంలో చేరాడు. అక్కడ హారోనిమస్ ఫాబ్రీసియస్ అనే ప్రముఖ వైద్య శాస్త్రజ్ఞుని వద్ద శిష్యరికం చేశాడు. 1602 లో వైద్య శాస్త్రంలో పట్టా పుచ్చు కొనటమే కాకుండా ప్రత్యేకమైన యోగ్యతా పత్రాన్ని పొంద గలిగాడు. అక్కడి నుంచి లండన్ తిరిగి వచ్చాక ఇంగ్లండ్ రాజు మొదటి ఛార్లెస్ కొలువులో ఆస్థాన వైద్యుడిగా నియమితు డయ్యాడు. అంతటి హోదాలో ఉన్న సంపన్నులు ఎవరైనా విలాసంగా జీవితం గడిపేస్తారేమో కానీ, విలియం హార్వే మాత్రం కొత్త విషయాలు తెలుసు కోడానికి పరిశోధకుడిగా మారాడు.



ఏప్రిల్ 1...విలియం హార్వే జయంతి

గుండెకు సంబంధించిన సందేహాలు మాత్రం ఆయనను వదలలేదు. గుండె నుండి బయలు దేరిన రక్తం రక్త నాళాలలో అటూ ఇటూ ప్రవహించి చివరికి హరించుకు పోతుందే తప్ప మళ్లీ గుండెను చేరదు అనే వాదంలో నిజం ఉన్నట్లు హార్వేకు తోచలేదు. పెద్ద పెద్ద సిరలలో కవాటాలు ఎందుకు ఉంటాయనే తపన కూడా ఆయనలో బయలు దేరింది.

1615 లో రాయల్ కాలేజ్ ఆఫ్ ఫిజీషియన్స్ లో ఆయన లెక్చరర్ గా నియమింప బడ్డాడు. చేపలు, కప్పలు, కోళ్ళ పిండాలను జాగ్రత్తగా పరిశీలిస్తూ వాటి రక్త ప్రసరణ గురించి ఎంతో క్షుణ్ణంగా అధ్యయనం చేయ సాగాడు. గుండె ముడుచు కోవటం వల్ల రక్తం ధమనుల ద్వారా రక్త నాళాలకు వెళు తుందని తెలుసు కున్నాడు.

నాడి కొట్టుకోవడం అంటే గుండె కొట్టు కోవడమే అని రుజువు చేశాడు. గుండెలో నాలుగు గదులు ఉంటాయని, ధమనుల ద్వారా గుండె లోని రక్తం బయటికి పంప్ చేయ బడుతుందని, సిరల ద్వారా కవాటాలు రక్తాన్ని గుండె వైపుకి వెళ్ళనిస్తాయే కాని గుండె లోంచి రక్తాన్ని వెలుపలికి రానివ్వవని తెలుసు కున్నాడు. ఒక అర గంటలో శరీరంలో ఉన్న మొత్తం రక్తం గుండె నుండి వెలువడే రక్తమే ఎక్కువగా ఉంటుందని నాడీ వేగం, గుండె స్పందించే రేటు ఆధారంగా నిర్ధారించుకో గలిగాడు. చనిపోయిన ఖైదీల శరీరాలను అడుగడుగునా పరిశీలించడం ద్వారా గుండె ఒక పంపులాగా పనిచేస్తుందని, శరీరంలో సిరలు, ధమనుల ద్వారా రక్తం వలయా కారంలో ప్రవహిస్తుందని తెలుసు కున్నాడు. రక్తం ప్రవహించే మార్గంలో వాల్వులు ఎలా పనిచేస్తాయో కనిపెట్టాడు. మనిషి గుండె నిమిషానికి ఎన్ని సార్లు కొట్టుకుంటుందో, ఎంత రక్తాన్ని పంప్ చేస్తుందో చెప్ప గలిగాడు. తన పరిశీలనలతో రెండు అమూల్యమైన గ్రంథాలను వెలువరించాడు.

1628 లో, 50 సంవత్సరాల వయస్సులో, హార్వే తన పరిశోధనా ఫలితాలను ప్రచురించాడు – సాధారణంగా దీనిని డి మోటో కార్డిస్ – ది మోషన్ ఆఫ్ ది హార్ట్ అని పిలుస్తారు. ఆంగ్లంలో అనాటమికల్ స్టడీస్ ఆన్ ది మోషన్ ఆఫ్ ది హార్ట్ అండ్ బ్లడ్ ఇన్ యానిమల్స్ అంటారు.

ఈ ప్రచురణ వైద్య శాస్త్ర చరిత్రలో అపూర్వమైనది. పరిశోధనల ద్వారా వచ్చిన ఫలితాలను మళ్ళీ పరిశోధనల ద్వారానే రూఢి పరచాలనే శాస్త్రవాది హార్వే. ఈ పుస్తకం ప్రచురించిన మూడు సంవత్సరాల తరువాత హార్వే మొదటి చార్లెస్ మహారాజుకు రాజ వైద్యునిగా నియమించ బడ్డాడు. కానీ రాజకీయ విపరిణామాల కారణంగా హార్వే లండన్ విడిచి పెట్టవలసి వచ్చింది. అప్పుడే కొంతమంది దుండగులు హార్వే ఇంటిలో లేని సమయం చూచి ఆయన నాలుగు దశాబ్దాలుగా సేకరించిన దాచుకున్న అమూల్యమైన విజ్ఞాన సంపద నంతా నాశనం చేశారు. అయినా హార్వే బాధ పడలేదు. నిరాశతో క్రుంగిపోలేదు. ప్రత్యుత్పత్తి, పిండాభివృద్ధి అంశాల మీద జీవితమంతా పరిశోధించాడు.

1651 లో "ఎక్సర్ సైజస్ ఆన్ ది జనరేషన్ ఆఫ్ ఆనిమల్స్" అనే పుస్తకాన్ని ప్రచురించాడు. ఈ పుస్తకం ప్రతులు అతి త్వరిత గతిలో అమ్ముడైపోయి కొత్త చరిత్రను సృష్టించాయి. హార్వే 1657 సంవత్సరం జూన్ 3 న మరణించాడు.



-రామ కిష్టయ్య సంగన భట్ల,
9440595494

# కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే




రాజన్న సిరిసిల్ల, మార్చి 31: నేటినిజం (ప్రతినిధి): పట్టణంలోని కృష్ణవేణి గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌లో యూకేజీ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీనియర్ వైద్యురాలు డా. పద్మలత శ్రీనివాస్, బిజెపి రాష్ట్ర సభ్యులు ప్రతాప రామకృష్ణ, మున్సిపల్ కౌన్సిలర్ కుమ్మరి శంకర్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్ననాటి నుంచే విద్యార్థులు తమ భవిష్యత్తుకు బలమైన పునాది వేసుకోవాలని, మంచి విలువలను అలవరు చుకుని సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని సూచించారు. పాఠశాల డైరెక్టర్ సన్నిధి వెంకట కృష్ణ మాట్లాడుతూ ఈ విద్యాసంస్థలో చదివే విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని, సమాజంలో ఆదర్శ పౌరులుగా నిలవాలని ఆకాంక్షిం చారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంపై పాఠశాల ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.

# బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ప్రతాప్ రామకృష్ణ పెద్ద ఎత్తున రామన్నకు సన్మానం కేంద్ర మంత్రికి కృతజ్ఞతలు



రాజన్న సిరిసిల్ల, మార్చి 31: నేటినిజం (ప్రతినిధి): భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా తనకు అవకాశం కల్పించినందుకు ప్రతాప్ రామకృష్ణ అధిష్టానానికిప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచంద్ర రావుకి, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కి, జిల్లా అధ్యక్షుడు గోపికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ తనకు ఏ బాధ్యతలు అప్పగించినా వాటిని సమర్థవంతంగా నిర్వహిస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని రామకృష్ణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వేములవాడ పట్టణానికి చెందిన బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని రామకృష్ణనుశాలువాతోసన్మానించిశుభాకాంక్షలు తెలియజేశారు.

## చిన్నఅడిశర్లపల్లిలో లారీ డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య పరీక్షలు

నల్గొండ, మార్చి 31:కొండమల్లేపల్లి మండలం చిన్నఅడిశర్లపల్లి గ్రామంలో మంగళవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో లారీ డ్రైవర్లు, క్లీనర్లకు ఉచిత కంటి పరీక్షల వైద్య శిబిరం నిర్వహించారు. నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ నేతృత్వంలో పోలీస్ శాఖ చేపడుతున్న అలైవ్.. అరైవ్ కార్యక్రమంలో భాగంగా లారీ డ్రైవర్లు, క్లీనర్లకు, ఇతర వాహన డ్రైవర్లకు కంటి పరీక్షల నిర్వహించి ఉచితంగా అద్దాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్పీ శరత్‌చంద్ర పవార్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు తమ తమ ఆరోగ్యం పట్ల దృష్టి వహించాలని, రోడ్డు భద్రత నిబంధనలను పాటించాలని సూచించారు. అనంతరం ద్విచక్ర వాహనదారులు 20 మందికి పైగా ఉచితంగా హెల్మెట్లను ఎస్పీ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించిన కొండమల్లేపల్లి సీఐ, ఎస్ఐ లతోపాటు సహకరించిన గ్రామ సర్పంచ్ పందుల వెంకటయ్యకు ఎస్పీ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ డీఎస్పీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## స్కూల్ బస్సు – బైక్ ఢీ : ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలు

ఖమ్మం, మార్చి 31: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల పరిధి లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.

స్కూల్ బస్సు, ద్విచక్ర వాహనం ఒకదానికొకటి బలంగా ఢీకొనడంతో ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. మంగళవారం మధ్యాహ్నం జూలూరుపాడులోని ఒక ప్రైవేట్ పాఠశాలకు చెందిన స్కూల్ బస్సు విద్యార్థులను వారి ఇళ్ల వద్ద దింపేందుకు పాపకొల్లు మీదుగా బేతాళపాడు గ్రామానికి వెళ్తోంది.

# దాతృత్వానికి చిరునామా బింగి మహేశ్...సీనియర్ కరాటే మాస్టర్ ఎం.ఏ మన్నాన్.

రాజన్న సిరిసిల్ల, మార్చి 31: నేటినిజం (ప్రతినిధి): వేములవాడ ఒకినావ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ 35వ వార్షికోత్సవం సందర్భంగా ఆ అకాడమీలో కరాటే శిక్షణ తీసుకుంటున్న విద్యార్థులకు కొన్ని సంవత్సరాలుగా సహాయ సహకారాలు అందిస్తూ కరాటే రంగాన్ని ప్రోత్సహిస్తున్న బింగి మహేశ్ ను ఒకినావ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ 35 వ వార్షికోత్సవం సందర్భంగా ఈ వేడుకల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే ప్రభుత్వ విప్, ఆది శ్రీనివాస్ తో పాటు డిప్యూటీ గ్రాండ్ మాస్టర్ కె.వసంత్ కుమార్ అకాడమీ డిస్ట్రిక్ట్ చీఫ్, సీనియర్ కరాటే మాస్టర్,సీనియర్ జర్నలిస్ట్ ఎం.ఏ మన్నాన్ తన బ్లాక్ బెల్ట్ శిష్య బృందంతో కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బింగి



మహేష్ సహాయ సహకారాలు విద్యార్థుల కరాటే రంగ అభివృద్ధికి వారి యొక్క భవిష్యత్ జీవితానికి ఎంతో ఎంతో ప్రోద్బలాన్నిస్తున్నాయని వారు అన్నారు. కరాటే అకాడమీకి విద్యార్థుల భవిష్యత్తుకు ఎల్లవేళలా బింగి మహేష్ సహాయ సహకారాలు ఇలాగే కొనసాగాలని వారు పేర్కొంటూ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, కౌన్సిలర్లు తుము మధు, కొక్కుల బాలకృష్ణ, తోట రాజు, కొండ శేఖర్, అన్నారం శ్రీనివాస్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనకరపు రాకేష్, కాంగ్రెస్ నాయకులు కూరగాయల కొమురయ్య, చిలుక రమేష్, మైలారం రాము, కరాటే సీనియర్ మాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో కలెక్టర్ అంకిత్ మెరుపు తనిఖీలు

ఖమ్మం, మార్చి 31: ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల్లో విద్యార్థులకు అందుతున్న సదుపాయాల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ స్పష్టం చేశారు. మంగళవారం జూలూరుపాడు మండలంలోని పలు విద్యా సంస్థలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల విద్యా ప్రమాణాలు, ఆహార నాణ్యత, మౌలిక వసతులపై క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టిన కలెక్టర్ లోపాలను చూసి అధికారులపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.

మొదటగా కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం (ఐఊఃఐ) ఉ జూనియర్ కళాశాలను సందర్శించిన కలెక్టర్ నేరుగా 8వ తరగతి గదిలోకి వెళ్లారు. విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్వయంగా విద్యార్థుల చేత ఇంగ్లీష్ పాఠ్య పుస్తకాలను చదివించి వారి పఠన సామర్థ్యాన్ని పరీక్షించారు. సిలబస్ పూర్తిపై వివరాలు ఆరా తీశారు.

పాఠశాల ఆవరణలో ఉన్న ఆర్.ఓ (ఖీ.ూ) ప్లాంట్ పనిచేయక పోవడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్కువ ఖర్చుతో మరమ్మతులు చేసే అవకాశం ఉన్నా బయట నుండి నీటిని ఎందుకు తెప్పిస్తున్నారని, ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేస్తారా? అని ప్రశ్నించారు. వారం రోజుల్లోగా ప్లాంట్‌ను బాగు చేయాలని డెడ్‌లైన్ విధించారు. అలాగే చేతులు కడుక్కునే చోట ట్యాపులు లేకపోవడం, నిర్వహణలో లోపాలపై సిబ్బందిని వివరణ కోరారు.

అనంతరం పడమటి నర్సాపురం గిరిజన బాలికల ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్ కు గ్రాబ్యుంతి కలిగించే దృశ్యాలు కనిపించాయి. కిచెన్, స్టోర్ రూమ్‌లను పరిశీలించగా వంట కోసం ఉంచిన కూరగాయలు కుళ్లిపోయి దుర్వాసన వస్తుండటాన్ని గమనించారు. "విద్యార్థులకు ఇలాంటి ఆహారాన్ని వడ్డిస్తారా" అంటూ అధికారులపై నిప్పులు చెరిగారు. వెంటనే ఆ కూరగాయలను పారేయించి, తాజా కూరగాయలను మాత్రమే వాడాలని ఆదేశించారు. మెనూలో బీట్‌రూట్ వంటి పోషక విలువలున్న కూరగాయలు ఎందుకు ఇవ్వడం లేదని నిలదీశారు.

పాఠశాలలో బయోమెట్రిక్ యంత్రాలు మూలకు పడి ఉండడంపై కలెక్టర్ స్పందించారు.

# మల్కపేటలో ఘనంగా రాములోరి వార్షికోత్సవ వేడుక

## -బీఆర్ఎస్ నేత చెల్మెడ ప్రత్యేక పూజలు



రాజన్న సిరిసిల్ల, మార్చి 31: నేటినిజం (ప్రతినిధి): కొనరావుపేటమల్కపేట గ్రామంలోని శ్రీ సీతారామ హనుమ సమేత రామాలయంలో రెండవ వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా సాగాయి. మూడు రోజుల బ్రహ్మోత్సవ ఉత్సవాల ముగింపులో మంగళవారం స్వామివారి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు, వారి సతీమణి సునీల్, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. వేదమంత్రోత్సవాల మధ్య జరిగే కళ్యాణానికి రాజన్న సిరిసిల్ల జిల్లా మరియు చుట్టుపక్కల గ్రామాల నుండి వేల సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. ఆలయాన్ని రామనామ జపం మౌనంగా మార్మోగిం చింది. వేడుకలో స్థానిక నాయకులు, కౌన్సిలర్లు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొని భక్తుల సౌకర్యాన్ని పూర్ణంగా చూసుకున్నారు. భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదాలు కూడా అందించబడ్డాయి.

# మహాలక్ష్మి పథకంతో మహిళల ఆర్థిక ప్రగతి

## -వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

రాజన్న సిరిసిల్ల, మార్చి 31: నేటినిజం (ప్రతినిధి): వేములవాడ పట్టణంలోని తిప్పా పూర్ బస్టాండ్ వద్ద మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మహిళలు రూ.10 వేల కోట్ల ప్రయాణ ఛార్జీలు ఆదా చేసిన సందర్భంగా మంగళవారం ఘనంగా వేడుక లు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు ముఖ్య అతిథిగా హాజరై మహిళా ప్రయాణికులకు ఉచిత టికెట్లు అందజేసి వారిని సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన వేములవాడ నుండి ఇతర ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవతో బస్సు సౌకర్యాలను ఏర్పాటు చేశారని కొనియాడారు. నియోజకవర్గంలో మహిళా సంఘాల ఆర్థిక ఎదుగుదల కోసం ఆది శ్రీనివాస్ నాయకత్వంలో ఆరు బస్సులను ఏర్పాటు చేశామని వివరించారు. ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఆదా అవుతున్న నగదును మహిళలు తమ పిల్లల చదువు లకు, కుటుంబ అవసరా లకు వాడుకుంటూ ఆర్థిక స్వావ లంబన సాధిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, డిపో మేనేజర్ శ్రీనివాస్, పట్టణ కౌన్సిలర్లు, ఆర్టీసీ అధికారులు మరియు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana.'Editor: **BAISA DEVADAS.**
RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com